# ధర్మఘంటి

జాతీయ తెలుగు దినపత్రిక

TELTEL/2012/47103

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 150 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | శనివారం, 30 ఆగస్టు 2025 | పేజీలు : 8 | వెల : 1

**Circulated by:** Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar


## వెండి కూడా బంగారం లెక్కనే.. అమల్లోకి రానున్న కొత్త రూల్స్..

కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వెండి ఆభరణాలకు కూడా బంగారం మాదిరిగానే హాల్‌మార్కింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 1 నుండి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశ్యం కస్టమర్లు కొనుగోలు చేసే వెండికి స్వచ్ఛత హామీ ఇవ్వడం. ప్రస్తుతానికి ఈ హాల్‌మార్కింగ్ స్వచ్ఛందంగా ఉంటుంది.

## 2038 నాటికి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్!

2038 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ 34.2 ట్రిలియన్ డాలర్ల +ఞూతో? ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించవచ్చని, 2030 నాటికి కొనుగోలు శక్తి సమానత్వం పరంగా 20.7 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. 2030 తర్వాత, భారత్ అమెరికా 2028-2030లో వరుసగా 6.5 శాతం, 2.1 శాతం సగటు వృద్ధి రేటును కొనసాగిస్తే



## యూరియా సరఫరాలో ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు

- వచ్చే రెండు రోజుల్లో 21,325 మెట్రిక్ టన్నుల యూరియా
- తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా
- యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారు
- యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తాం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన యూరియా కొరతకు తెరపడిందని చెప్పవచ్చు. యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోనున్నట్లు వ్యవయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్రా, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు - మిగతా3లో

## కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలి

- పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి
- ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చు
- నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలి



హైదరాబాద్

పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు - మిగతా3లో



## ‘ఓటు చోరీ’తోనే నాడు ఓడిపోయా..

- సిద్ధరామయ్య సెల్ఫ్ గోల్!
- “1991లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయా
- ఆ ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే ప్రతికూల ఫలితం వచ్చింది



## ఏమాత్రం సిగ్గున్నా క్షమాపణలు చెప్పాల్సిందే

- “రెండు రోజుల కిందట జరిగిన ఘటన..ప్రతీ ఒక్కరినీ బాధించింది
- మోదీ తల్లి ఒక పేద కుటుంబంలో విలువలతో బిడ్డలను పెంచింది
- అలాంటి తల్లి జీవితాన్ని అవమానించడాన్ని భారతీయలెవరూ సహించలేరు
- రాజకీయ జీవితంలో ఇంతకన్నా దిగజారుడు తనం ఇంకొటి లేదు



## ఇది కదా అసలు నిజం

### రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ట్వీట్

గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమే

ప్రతి నెలా రూ. 7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు

అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పని తేల్చింది

హైదరాబాద్

తెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చాక ఆర్థిక పరిస్థితిపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందంటూ రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రతి నెలా రూ. 7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని ఆయన స్పష్టం చేశారు. గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమేనని కేటీఆర్ ట్వీట్ చేశారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారానికి పాల్పడుతుందంటూ - మిగతా3లో

## అందుకు భారత్-చైనా కలిసి పని చేయాలి

- ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రపంచ ఆర్థిక క్రమానికి ఓ స్థిరత్వాన్ని తీసుకురావాలంటే ఇరుదేశాలు ముందడుగు వేయక తప్పదు
- భారత్-చైనాల మధ్య బలపడనున్న స్థిరమైన, స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి





## బీజేపీ, బీఆర్ఎస్... విలీనమేనా?

- అన్నింటికంటే ఎక్కువగా వరదల్లో ఈ బురద రాజకీయం ఎందుకంటూ ఇద్దరు ఒక మెట్టు దిగి ఉండవచ్చు
- అంతమాత్రాన అది అక్కడితోనే ఆగిపోదు. ఇప్పుడు అసలే సోషల్ మీడియా కాలం..
- చీమ చిట్టుకు మన్నా సరే రకరకాల ప్రచారాలు.. రకరకాల ఊహగానాలు తెరపైకి వస్తాయి.
- 2028 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఇదే జరుగుతుంది.. ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయి
- అందువల్లే బిజెపి నాయకులు గులాబీ నాయకుల మీద..
- గులాబీ నాయకులు బిజెపి నాయకుల మీద విమర్శలు చేయడం లేదని రాజకీయ విశ్లేషణలు సాగుతున్నాయి

హైదరాబాద్

బండి సంజయ్, కేటీఆర్ యాదృచ్ఛికంగానే కలిసి ఉండవచ్చు.. వరద బాధితులను కాపాడాలనే కృత నిశ్చయం వారిద్దరిలోనూ ఉండవచ్చు. అన్నింటికంటే ఎక్కువగా వరదల్లో ఈ బురద రాజకీయం ఎందుకంటూ ఇద్దరు ఒక మెట్టు దిగి ఉండవచ్చు. అంతమాత్రాన అది అక్కడితోనే ఆగిపోదు. ఇప్పుడు అసలే సోషల్ మీడియా కాలం.. చీమ చిట్టుకు మన్నా సరే రకరకాల ప్రచారాలు.. రకరకాల ఊహగానాలు తెరపైకి వస్తాయి. ఆ తర్వాత జరగాల్సిన పని జరిగిపోతూ ఉంటుంది. దానివల్ల సమాజానికి ఉపయోగం ఉంటుందా.. లేదా.. అనే విషయాలను పక్కన పెడితే జరగాల్సిన చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు తెలంగాణలో కూడా ఒక రకమైన చర్చ నడుస్తోంది.బండి సంజయ్, కేటీఆర్ పరస్పరం తారసపడ్డారు కాబట్టి.. ఇదేది యాదృచ్ఛికమైన కలయిక కాదు. వారిద్దరూ - మిగతా3లో

## సంపాదకీయం

# చిన్న పరిశ్రమలతోనే ఆర్థికాభివృద్ధి


ఆగస్టు 30వ తేదీని భారత దేశంలో చిన్న పరిశ్రమల దినోత్సవంగా జరుపుకుంటారు. దేశ ఆర్థిక వ్యవస్థలో చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ప్రాధాన్యాన్ని గుర్తించి వాటి అభివృద్ధి, సవాళ్లు, అవకాశాలపై చర్చించుకునే సందర్భమిది. చిన్న పరిశ్రమలు కేవలం ఉత్పత్తి యూనిట్లుగానే కాకుండా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తాయి. స్వదేశీ ఉత్పత్తుల ఆధారంగా దేశ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చే ప్రధాన ఆధారంగా నిలుస్తాయి. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం ఆత్మనిర్భర దిశగా పయనించే క్రమంలో చిన్న పరిశ్రమల ప్రాముఖ్యత మరింత పెరిగింది. పెద్ద పరిశ్రమలకు విస్తారమైన మూలధనం, ఆధునిక యంత్రాంగం అవసరమవుతుంటే చిన్న పరిశ్రమలు తక్కువ పెట్టుబడితో పరిమిత వనరులను వినియోగించి స్థానిక అవసరాల కనుగుణంగా అభివృద్ధి చెందగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. అందువల్లే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిన్న స్థాయి యూనిట్లు విస్తృతంగా పెరిగి ఉపాధి, ఉత్పత్తి రంగాల్లో ప్రభావాన్ని చూపుతున్నాయి.చిన్న పరిశ్రమల దినోత్సవం చరిత్రను పరిశీలిస్తే 2000వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఈ రంగం కోసం సమగ్ర విధాన ప్యాకేజీని ప్రకటించింది. రుణ సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, సాంకేతిక సహాయం వంటి అంశాలు ఆ ప్యాకేజీలో భాగమయ్యాయి. ఆ సందర్భంలో ఆగస్టు 30న ఢిల్లీలో జాతీయ సదస్సు జరిగింది. దేశ వ్యాప్తంగా ఉన్న చిన్న పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్న ఆ సదస్సు ఈ రంగానికి చారిత్రక మలుపు తీసుకొచ్చింది. దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఆగస్టు 30ని చిన్న పరిశ్రమల దినోత్సవంగా జరుపు కోవాలని నిర్ణయించారు. చిన్న పరిశ్రమలు భారతదేశ ఆర్థికాభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి. వ్యవసాయ రంగం తరువాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్న రంగం ఇదే. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి అందిస్తున్నాయి. దేశ స్థూల దేశీయోత్పత్తిలో సుమారు 30 శాతం వాటా ఈ రంగానిదే. తయారీ, సేవల రంగాల్లో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. భారత దేశం నుంచి జరిగే ఎగుమతుల్లో దాదాపు 40 శాతం వాటా చిన్న పరిశ్రమల ఉత్పత్తులదే. తోలు వస్తువులు, చేనేత వస్త్రాలు, హస్త కళలు, యంత్ర భాగాలు వంటి ఉత్పత్తులు విదేశీ మారక ద్రవ్యం సంపాదించడంలో ముఖ్య భూమిక వహిస్తున్నాయి. అదే విధంగా చిన్న పరిశ్రమలు దేశంలోని అన్ని ప్రాంతాల్లో విస్తరించి ఉండడం వల్ల ప్రాంతీయ అసమానతలను తగ్గించడంలో కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. వెనుక బడిన ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి. ప్రభుత్వం చిన్న పరిశ్రమల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టింది. ముద్ర యోజన ద్వారా తక్కువ వడ్డీకే రుణాలను అందజేస్తూ కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే ఔత్సాహికులను ప్రోత్సహిస్తోంది. 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' పోర్టల్ ద్వారా పరిశ్రమల నమోదు ప్రక్రియను సులభతరం చేసింది. 'మేక్ ఇన్ ఇండియా', 'స్టార్ట్–అప్ ఇండియా', 'వొకల్ ఫర్ లోకల్' వంటి కార్యక్రమాల ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ కొత్త అవకాశాలను కల్పిస్తోంది. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చే 'స్కిల్ ఇండియా మిషన్' కూడా చిన్న పరిశ్రమల్లో ఉపాధి పొందేందుకు దోహదం చేస్తోంది. ఈ దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా సదస్సులు, వర్క్‌షాప్‌లు, అవార్డుల ప్రదానోత్సవాలు జరుగుతాయి. చిన్న పారిశ్రామిక వేత్తలు, నిపుణులు తమ అనుభవాలను పంచుకుంటారు. అయితే చిన్న పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా అనేకం. నాణ్యమైన ముడిసరుకు కొరత, రుణ సౌకర్యాల లోపం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం, గ్లోబల్ మార్కెట్ పోటీ, దిగుమతుల ఒత్తిడి వంటి సమస్యలు వాటి ఎదుగుదలకు అడ్డంకులుగా మారుతున్నాయి. ముఖ్యంగా కోవిడ్%–%19 సమయంలో అనేక చిన్న పరిశ్రమలు మూత పడటంతో ఉపాధి కోల్పోయిన కుటుంబాలు ఎన్నో. దీని ద్వారా ఈ రంగాన్ని కేవలం ప్రోత్సాహక పథకాలతో కాకుండా దీర్ఘకాల వ్యూహాలతో, మౌలిక సదుపాయాల బలోపేతంతో ముందుకు నడిపించాల్సిన అవసరం స్పష్టమవుతుంది. చిన్న పరిశ్రమల దినోత్సవం మనకు గుర్తుచేసేది... దేశ ఆర్థికాభివృద్ధి లోనూ, సామాజిక సమానత్వం సాధించడం లోనూ ఈ రంగం కీలకమైందని. పెద్ద పరిశ్రమలు ఇవ్వలేని స్థానిక ఉపాధిని చిన్న పరిశ్రమలు అందిస్తున్నాయి. సమాజంలో స్థిరత్వం, ఆర్థిక సమతౌల్యం వీటి ద్వారానే సాధ్యమవుతుంది. అందువల్ల చిన్న పరిశ్రమల అభివృద్ధి జాతీయాభివృద్ధికి అనివార్యమైన భాగమని ఈ రోజు మనందరికీ గుర్తు చేస్తుంది. పరిశ్రమాధారుల సృజనాత్మకత, శ్రమ శక్తికి ప్రభుత్వ మద్దతు లభిస్తేనే ఆత్మ నిర్భర భారత్ స్వప్నం సాకారం అవుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరచి భారత దేశాన్ని ప్రపంచ పరిశ్రమల పటంలో శక్తివంతమైన స్థానంలో నిలపగల ప్రధాన అస్త్రం చిన్న పరిశ్రమలేనని ఈ దినం మనకు సంకల్పాన్ని కలిగిస్తుంది.

# బలవంతపు అదృశ్యాలు మానవ హక్కులపై చెరగని మచ్చలు



ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 30న అంతర్జాతీయ తప్పిపోయిన వారి దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవం వెనుక ఉన్న నేపథ్యం మానవ హక్కుల చరిత్రలో ఒక గాఢమైన అధ్యాయం. 1981లో లాటిన్ అమెరికాలో సైనిక నియంతృత్వ పాలనల సమయంలో బలవంతంగా అదృశ్యమైన వారి కుటుంబాలు ఈ దినోత్సవానికి శ్రీకారం చుట్టాయి. ఆ సమయంలో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా స్వరం వినిపించినవారు, రాజకీయ కార్యకర్తలు, సామాజిక ఉద్యమ కారులు అనేకమంది అదృశ్యమయ్యారు. వారి కుటుంబాలు ఆవేదనతో ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ, కనీసం వారి ప్రాణస్థితి గురించి అయినా తెలియజేయమని డిమాండ్ చేశాయి. కోస్టారికాలో జరిగిన మొదటి లాటిన్ అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ రిలేటివ్స్ ఆఫ్ డిటెయినీస్–డిసప్పియర్డ్ సమావేశంలో ఆగస్టు 30ను అంతర్జాతీయ తప్పిపోయిన వారి దినోత్సవంగా ప్రకటించారు. అనంతరం 2011లో ఐక్యరాజ్యసమితి ఈ రోజును అధికారికంగా గుర్తించింది. దానికి ముందే 1980లోనే ఐక్యరాజ్యసమితి "ఎన్‌ఫోర్స్‌డ్ లేదా ఇన్వాలంటరీ డిసపియరెన్సెస్‌పై వర్కింగ్ గ్రూప్"ను ఏర్పాటు చేసి, ఈ మానవ హక్కుల ఉల్లంఘనపై పరిశీలన మొదలుపెట్టింది. 2006లో "తప్పిపోయిన వారిని రక్షించడానికి అంతర్జాతీయ కన్‌వెన్షన్" ఆమోదించబడింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 30 అంతర్జాతీయంగా ఒక ముఖ్యమైన మానవ హక్కుల దినోత్సవంగా నిలిచింది. ఎన్‌ఫోర్స్‌డ్ డిసపియరెన్స్ అంటే ప్రభుత్వ యంత్రాంగం, భద్రతా బలగాలు లేదా ఆయుధధారులచే ఎవరినైనా బలవంతంగా అదుపులోకి తీసుకోవడం, కానీ వారి స్థితి గురించి సమాచారం ఇవ్వకపోవడం. ఇది కేవలం వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే కాకుండా, వారి కుటుంబాలను మానసికంగా, సామాజికంగా, ఆర్థికంగా పీడించే ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘన. అదృశ్యమైన వారిని వెతికే ప్రయత్నంలో కుటుంబాలు అంతులేని బాధను అనుభవిస్తాయి. వారు బ్రతికే ఉన్నారా? లేక మరణించారా? అన్న ప్రశ్నకు సమాధానం లేక, అంతులేని ఆవేదనతో రోజులు గడుపుతారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ సమస్య తీవ్రంగా ఉంది. లాటిన్ అమెరికాలో 1970–80 దశాబ్దాల్లో సైనిక నియంతృత్వ పాలనల సమయంలో వేలమంది రాజకీయ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, సామాన్యులు అదృశ్యమయ్యారు. అర్జెంటీనా, చిలీ, గ్వాటెమాలా, ఎల్ సాల్వడార్ వంటి దేశాల్లో ఇప్పటికీ వేల కుటుంబాలు తమ సన్నిహితుల కోసం న్యాయం కోరుతూ పోరాడుతున్నాయి. ఆసియాలో శ్రీలంకలో గృహయుద్ధం సమయంలో, నేపాల్‌లో రాజకీయ అస్థిరత కాలంలో, బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్‌లలో కూడా ఈ సమస్య విస్తరించింది. మధ్యప్రాచ్యంలో సిరియా, ఇరాక్, లెబనాన్ వంటి దేశాలలో అంతర్గత యుద్ధాలు, ఉగ్రవాదం కారణంగా లక్షలాది మంది అదృశ్యమయ్యారు. ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఇలాంటి కేసులు నమోదయ్యాయి. భారతదేశంలో కూడా ఈ సమస్యను పూర్తిగా విస్మరించలేము. కాశ్మీర్ లోయ, ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాట్లు, ఉగ్రవాదం, భద్రతా చర్యల కారణంగా అనేక కుటుంబాలు తమ సన్నిహితులను కోల్పోయిన ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. మానవ హక్కుల సంఘాలు, పౌర సమాజం, బాధిత కుటుంబాలు నిరంతరం ప్రభుత్వాలను ఒత్తిడి చేస్తూ నిజం వెలికితీయాలని, బాధితులకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ దినోత్సవం మనకు గుర్తుచేసేది మూడు కీలక విషయాలను. మొదట, బలవంతపు అదృశ్యాలు మానవతా వ్యతిరేక నేరమని ప్రపంచ దేశాలు ఖచ్చితంగా గుర్తించాలి. రెండవది, అదృశ్యమైన వారి కుటుంబాలకు సత్యాన్ని తెలియజేయడం, న్యాయం జరగడం, పరిహారం అందించడం ప్రభుత్వాల బాధ్యత. మూడవది, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన, రాజకీయపరమైన సంస్కరణలు చేపట్టాలి. అంతర్జాతీయ తప్పిపోయిన వారి దినోత్సవం కేవలం ఒక జ్ఞాపక దినం కాదు, అది మానవ హక్కుల కోసం జరుగుతున్న నిరంతర పోరాటానికి ప్రతీక. ఈ రోజు మౌనంగా ఉన్నా గుండెలను తాకే ప్రశ్న అడుగుతుంది – ఒక మనిషి అదృశ్యమవడం అంటే కేవలం అతని ఉనికినే కాదు, ఒక కుటుంబ ఆశలనూ, సమాజ నైతికతనూ దొంగిలించడమే కాదా? బాధిత కుటుంబాలకు సత్యం వెలుగులోకి రావడం, వారికి న్యాయం జరగడం, మానవ హక్కులు గౌరవించబడే సమాజం ఏర్పడే వరకు ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. తప్పిపోయిన వారి దినోత్సవం మనకు ఒక గాఢమైన పాఠాన్ని నేర్పుతుంది – ఎలాంటి రాజకీయ పరిస్థితులు, యుద్ధాలు, ఉగ్రవాదం, లేదా శక్తి ప్రదర్శన అయినా ఒక మనిషి ప్రాణం, స్వేచ్ఛ, గౌరవం కంటే గొప్పది కాదు. కనుక ప్రతి దేశం తమ చట్టపర, నైతిక బాధ్యతను నెరవేర్చుతూ, మానవ హక్కులను కాపాడడం అత్యంత అవసరం.

# అణు భౌతిక శాస్త్ర పితామహుడు



ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్ (ఆగస్టు 30 1871 – అక్టోబరు 19 1937) న్యూజీలాండ్ కు చెందిన ఒక రసాయనిజ్ఞుడు, ఇతనికి అణు భౌతిక శాస్త్ర పితామహుడు అనే బిరుదు గలదు. రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి (1908) పొందాడు. అణువులలో శక్తితో కూడిన కేంద్రకం వుంటుందని కనిపెట్టాడు. పరమాణువులో ఎలక్ట్రాన్, ప్రోటాన్, న్యూట్రాన్ అనే మూడు ముఖ్యమైన మూలకణాలున్నాయి. ఈ కణాలు పరమాణువులో ఏ విధంగా అమరి ఉన్నాయో తెలియజెప్పేదే పరమాణు నిర్మాణం. దీనికి సంబంధించి శాస్త్రవేత్తలు ఎన్నో నమూనాలను ప్రవేశపెట్టారు. అందులో రూథర్ ఫర్డ్ నమూనా ఒకటి. తను చేసిన ఖ– కణ పరిక్షేపణ ప్రయోగ పరిశీలనల ఆధారంగా ఈ నమూనాని ప్రతిపాదించాడు. అణువు యొక్క రూథర్‌ఫోర్డ్ నమూనా (లేదాగ్రహ మండల నమూనా, ఇదే సిద్ధాంతం ఆ తరువాత బోర్ నమూనా లేదా కక్ష్యా నమూనాగా ఏర్పడడానికి దోహదపడింది) ను ప్రతిపాదించాడు. ఇతడు రూథర్‌ఫోర్డ్ ఖ–కణ పరిక్షేపణ ప్రయోగాన్ని బంగారు రేకు గుండా ఖ–కణ పరిక్షేపణ ప్రయోగంచేసి కెంద్రకం యొక్క ఉనికిని కనిపెట్టాడు. ఇతడికి 1908లో రసాయనిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. న్యూజిలాండ్ లోని నెల్సన్ లో 1871 ఆగస్టు 30న జన్మించిన రూథర్‌ఫర్డ్ కు చిన్నతనంలోనే సైన్స్ పట్ల అభిరుచి కలిగింది. పదేళ్లకే ఎలిమెంటరీ ఫిజిక్స్ పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివేశాడు. న్యూజిలాండ్ విశ్వ విద్యాలయంలో స్కాలర్‌షిప్‌తో చేరిన అతడు బీఏ, ఎమ్ఏ, బీఎస్సీ డిగ్రీలు సాధించాడు. ఇంగ్లండ్ లోని కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయంలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేస్తూనే అత్యంత వేగంగా ప్రయాణించే విద్యుదయస్కాంత తరంగాలను కనిపెట్టి ప్రపంచ రికార్డు సాధించాడు. ఇరవై ఏడేళ్ల వయసులోనే కెనడాలోని మెగిల్ విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేరి పరిశోధనల్లో నిమగ్న మయ్యాడు. అక్కడే యురేనియం, థోరియంలాంటి రేడియోధార్మిక పదార్థాలు వెలువరించే ఆల్ఫా, బీటా వికిరణాలను ఆవిష్కరించాడు. రేడియో ధార్మిక విఘటనం నియమాలను ప్రతిపాదించాడు. ఒక రేడియో ధార్మిక పదార్థంలో ఉండే సగం పరమాణువులు విఘటనం చెందడానికి పట్టే 'అర్థ జీవిత కాలం' ను నిర్వచించాడు. ఈ సూత్రం ప్రకారం రేడియో డేటింగ్ పద్ధతి ద్వారక్వ భూమి వయస్సును కూడా కనుగొనవచ్చని చెప్పాడు. అలాగే కృత్రిమ మూలకాల పరివర్తన ద్వారా నైట్రోజన్‌ను, ఆక్సిజన్‌గా మార్చవచ్చని తెలిపాడు. ఈ పరిశోధనలకు 1908లో నోబెల్ బహుమతి అందుకున్నాడు. కెనడా నుంచి ఇంగ్లండ్ తిరిగి వచ్చిన తర్వాత పలుచటి బంగారు రేకుపై ధనావేశమున్న ఆల్ఫాకిరణాలను ప్రసరింప చేసినప్పుడు 20000 కణాలలో ఒకటి వెనక్కి తిరిగి రావడాన్ని గమనించాడు. అందుకు కారణం పరమాణువులో ధనావేశమున్న కేంద్రకం ఉండటం కారణంగా కేంద్రకంలో ఉండే ప్రోటాన్లు వాటిని వికర్షించడమేనని కనుగొన్నాడు. సూర్యుడి చుట్టూ గ్రహాలు తిరుగుతున్నట్టే, పరమాణువుల్లోని కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్లు తిరుగుతూ ఉంటాయని ప్రతిపాదించాడు. ఇదే రూథర్‌ఫర్డ్ పరమాణు నమూనాగా పేరొందింది. దీనినే గ్రహమండల నమూనా అంటారు. ఆ తర్వాత కేంద్రకంలో ప్రోటాన్లతో పాటు న్యూట్రాన్లు ఉంటాయని ఊహించాడు. రసాయన చర్యలతో ఒక మూలకాన్ని వేరొక మూలకంగా మార్చలేం. కానీ కేంద్రక చర్యలతో ఒక మూలకాన్ని మరొక మూలకంగా మార్చవచ్చు. స్థిరమైన మూలక కేంద్రకాలను ఖ – కణం లేదా ప్రోటాన్‌తో తాడించడం వల్ల వాటిని వేరొక మూలకాలుగా మార్చొచ్చు. ఈ ప్రక్రియను కృత్రిమ పరివర్తనం అంటారు. రూథర్‌ఫర్డ్ మొదటిసారిగా నత్రజనిని ఆక్సిజన్‌గా మార్చాడు. ఆ విధంగా ఏర్పడిన మూలకాలు కొన్ని రేడియో ధార్మికతను ప్రదర్శిస్తాయి. వాటిని రేడియో ఐసోటోపులు అంటారు. వాటిని మనం వైద్యరంగంలో, వ్యవసాయ రంగంలో, పరిశ్రమల్లో ఉపయోగిస్తున్నాం .ఆయన శిష్యుల్లో చాలా మంది నోబెల్ బహుమతులు సాధించడం విశేషం. అనేక అవార్డులు సాధించిన ఆయన గౌరవార్థం 104 అణుసంఖ్య ఉన్న మూలకానికి రూథర్ ఫోర్డియం అని పేరు పెట్టారు.

# సెట్లో శ్రమ ... బడ్జెట్‌లో భారం

తెలుగు సినిమా పరిశ్రమలో ఇటీవలి కాలంలో సినీ కార్మికుల వేతనాల పెంపుదల అంశం మళ్లీ ప్రధాన చర్చా విషయమైంది. దాదాపు 24 విభాగాలకు పైగా చెందిన టెక్నీషియన్లు, కూలీలు, సహాయక సిబ్బంది ప్రస్తుత ద్రవ్యోల్బణ పరిస్థితుల్లో జీవన వ్యయాలకు సరిపడేలా వేతనాలు పెంచాలని గళం ఎత్తుతున్నారు. ప్రస్తుతం సెట్ కార్పెంటర్‌లు రోజుకు సగటు రూ. 1,200 నుండి రూ. 1,500 వరకు, లైటింగ్ అసిస్టెంట్లు రూ. 1,000 నుండి రూ. 1,400 వరకు, మేకప్ ఆర్టిస్టులు రూ. 1,500 వరకు, డ్రైవర్లు రూ. 1,200 వరకు, జూనియర్ ఆర్టిస్టులు రోజు రూ. 800 నుండి రూ. 1,000 వరకు వేతనం పొందుతున్నారు. అయితే పెరుగుతున్న కిరాయిలు, ఆహార ధరలు, వైద్య ఖర్చులు, పిల్లల విద్య వ్యయాలను దృష్టిలో ఉంచుకుని, ఈ వేతనాలను కనీసం 30 నుండి 50 శాతం వరకు పెంచాలని కార్మికులు కోరుతున్నారు. అంటే, సెట్ కార్పెంటర్‌ల వేతనం రూ. 1,800 నుండి రూ. 2,200కు, లైటింగ్ అసిస్టెంట్లది రూ. 1,500 నుండి రూ. 2,000కు, జూనియర్ ఆర్టిస్టులది రూ. 1,200 వరకు పెంచాలని డిమాండ్ ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలన్న ఉద్దేశంతో సినీ కార్మిక సంఘాలు ఇటీవల పలు సమావేశాలు నిర్వహించి, వేతనాల పెంపు అంశాన్ని నిర్మాతల మండలికి అధికారికంగా వినిపించాయి. సమ్మెకు దిగే పరిస్థితులు రాకూడదని కోరుకుంటూ ఒక గడువు విధించి, ఆ లోగా పెంపు అమలు చేయకపోతే షూటింగ్‌లు నిలిపి వేస్తామని హెచ్చరించారు. నిర్మాతల మండలి ఈ డిమాండ్‌ను ప్రారంభంలో జాగ్రత్తగా స్వీకరించింది. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా నిర్మాణ ఖర్చులు భారీగా పెరిగాయని, డిజిటల్ ప్రమోషన్ వ్యయాలు, మల్టీప్లెక్స్ పంపిణీ శాతం, ఒటిటి పోటీ, విదేశీ చిత్రాల ప్రభావం వల్ల ఆదాయంపై ఒత్తిడి ఉందని నిర్మాతలు వాదించారు.

# ఏమాత్రం సిగ్గున్నా క్షమాపణలు చెప్పాల్సిందే

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో కొందరు ప్రధాని మోదీ మోదీ తల్లి హీరాబెన్‌ని దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఓ వ్యక్తిని అరెస్ట్ కూడా చేశారు. ఈ పరిణామంపై బీజేపీ అగ్రనేత, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తీవ్రంగా స్పందించారు. నరేంద్రమోదీని, మోదీ తల్లిని దూషించిన ఘటనను అమిత్ షా తీవ్రంగా ఖండించారు. శుక్రవారం అసోం గువాహటి రాజ్‌భవన్‌లో బ్రహ్మపుత్రా వింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో షా మాట్లాడుతూ.. "రాహుల్ గాంధీకి ఏమాత్రం సిగ్గున్నా.. మోదీకి, ప్రాణాలతో లేని ఆయన తల్లికి, ఈ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని క్షమాపణలు చెప్పాలి"అని డిమాండ్ చేశారు. "రెండు రోజుల కిందట జరిగిన ఘటన..ప్రతీ ఒక్కరినీ బాధించింది. మోదీ తల్లి ఒక పేద కుటుంబంలో విలువలతో బిడ్డలను పెంచింది. అలాంటి తల్లి జీవితాన్ని అవమానించడాన్ని భారతీయులెవరూ సహించలేరు. రాజకీయ జీవితంలో ఇంతకన్నా దిగజారుడు తనం ఇంకొటి లేదు. దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నా. రాహుల్ గాంధీకి ఏ కొంచెం సిగ్గు మిగిలి ఉన్నా క్షమాపణలు చెప్పాలి" అని అమిత్ షా డిమాండ్ చేశారు. బీహార్‌లో తన యాత్ర ద్వారా రాహుల్ గాంధీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ రాజకీయాలు అట్టడుగుస్థాయికి చేరాయి. ప్రతి కాంగ్రెస్ నాయకుడు మోదీపై అవమానకరమైన పదాలు ఉపయోగిస్తున్నారు. రాజకీయాల్లో ద్వేష సంస్కృతిని వ్యాప్తి చేస్తోంది కాంగ్రెస్సే. కాంగ్రెస్ ఎంత ఎక్కువ దూషణలు చేస్తే.. బీజేపీ అంత




మంచిది.. అంత ఎక్కువగా గెలుస్తుంది కూడా" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాహుల్, ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ యాత్ర నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రెండ్రోజుల కిందట దుర్భంగా పట్టణంలో నిర్వహించిన సభలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు మోదీ, ఆయన తల్లిని దూషిస్తూ వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఆరోపించింది. దీనికి సంబంధించి ఆ పార్టీ నేతలు పట్నాలోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. ఈ ఘటనకు సంబంధించిన కొన్ని వీడియోలు పలు అనధికారిక ఖాతాల్లో అప్‌లోడ్ అయ్యాయి. అందులో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మోదీని హిందీలో దూషిస్తున్నట్టుగా చూపుతున్న వీడియో క్లిప్పులు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఈ పరిణామంపై కాంగ్రెస్ ఇప్పటిదాకా స్పందించలేదు.

# అందుకు భారత్-చైనా కలిసి పని చేయాలి

**టోక్యో:** భారత్, చైనా కలిసి పని చేయాల్సిన అవసరముందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అస్థిరత దృష్ట్యా.. ప్రపంచ ఆర్థిక క్రమానికి ఓ స్థిరత్వాన్ని తీసుకురావాలంటే ఇరుదేశాలు ముందడుగు వేయక తప్పదన్నారు. డ్రాగన్‌తో పరస్పర గౌరవం, ఆసక్తి, సున్నితత్వంతో వ్యవహరిస్తూ.. వ్యూహాత్మక, ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకువెళ్లడానికి భారత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. జపాన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్-చైనాల మధ్య బలపడనున్న స్థిరమైన, స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు జపాన్ పర్యటన అనంతరం చైనాకు వెళ్లనున్నట్లు మోదీ తెలిపారు. గతేడాది ఓ కార్యక్రమంలో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పలు ద్వైపాక్షిక అంశాల గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. పలు సవాళ్ల



పరిష్కారానికి, కమ్యూనికేషన్‌ను మెరుగుపరుచు కోవడానికి భారత్, చైనాలు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**శాంతియుత చర్చలే పరిష్కారం..**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలని తాను ఇరుదేశాలకు సూచించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. యుద్ధం వల్ల ఇరుదేశాలు పాలన, వాతావరణం, ఆహారం, ఇందన భద్రత, ఆర్థిక ఒత్తిడి వంటి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని.. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ చర్యలు ఆయా దేశాల అభివృద్ధిపైనా తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. కాబట్టి పుతిన్, జెలెన్‌స్కీ స్వయంగా చర్చించుకొని ఓ ఒప్పందానికి రావాలని సూచించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న మోదీ ఆ దేశ ప్రధాని ఇషిబాతో భేటీ కానున్నారు. ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా వీరి మధ్య ద్వైపాక్షిక చర్చ జరగనుంది. అక్కడి నుంచి ప్రధాని మోదీ నేరుగా చైనా (%వీశీఉఱ జష్ట్రఱఖు ఎఱంత్%) వెళ్లనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1వ తేదీల్లో తియాంజిన్ వేదికగా జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ చైనాను సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# మూడు లక్షల ఓటర్లకు ఈసీ నోటీసులు

**ంంంంబీహార్** ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మరో మలుపు తీసుకుంది. తాజాగా భారత ఎన్నికల కమిషన్(ఈసీఐ) బీహార్‌లో ఉంటున్న మూడు లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసింది. వీరు బంగ్లాదేశ్, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందినవారిగా అనుమానిస్తూ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ)నోటీసులను పంపారు. రాష్ట్రంలో కొన్ని లక్షల మంది ఓటరు సవరణల కోసం సమర్పించిన పత్రాలలో వ్యత్యాసాలు కనిపించిన దరిమిలా వారికి ఈసీ నోటీసులు జారీ చేసింది. మొత్తం మూడు లక్షలమంది ఈ తరహా నోటీసులు అందుకున్నారు. వారి పత్రాలలో వ్యత్యాసాలు ఎందుకు ఉన్నాయో వివరించేందుకు వారికి ఈసీఐ ఏడు రోజులు గడువు ఇచ్చింది. 'మూడు లక్షల మంది ఎస్ఐఆర్ ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు నమోదు చేసుకున్నారు. అయితే వారి పత్రాల పరిశీలనలో వ్యత్యాసాలు కనిపించాయి. దీంతో క్షేత్ర స్థాయిలో తనిఖీలు జరిగాయి. ఫలితంగా వీరు బంగ్లాదేశ్, మయన్మార్ లేదా నేపాల్ నుండి వచ్చి ఉండవచ్చనే అనుమానాలు నెలకొన్నాయని అని ఒక అధికారి మీడియాకు తెలిపారు. ఈసీ నోటీసులు పంపి, వివరణ కోరిన ఓటర్లలో అత్యధికులు తూర్పు చంపారణ్, పశ్చిమ చంపారణ్, మధుబని, కిషన్‌గంజ్, పూర్ణియా, కతిహార్, అరారియా సుపాల్ జిల్లాలకు చెందినవారున్నారు. ఈసీఐ భారీ సంఖ్యలో ఓటర్లకు



నోటీసులు జారీ చేసిన దరిమిలా, బీజేపీ దీనిపై స్పందిస్తూ, ఈ ప్రాంతం బంగ్లాదేశీయులు, రోహింగ్యాల అక్రమ వలసలకు కేంద్రంగా ఉందని ఆరోపించింది. కాగా ఎన్నికల జాబితాపై కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై వివిధ రాజకీయ పార్టీలు అభ్యంతరాలను వ్యక్తం చేశాయి.

# అమెరికాలో మాదిరిగా 'సరిహద్దు గోడ' కావాలా?- కేంద్రానికి సుప్రీం ప్రశ్న

ఇంటర్నెట్ డెస్క్: దేశంలో అక్రమ వలసదారులను అడ్డుకునేందుకు అమెరికాలో మాదిరిగా సరిహద్దు గోడ కట్టాలనుకుంటున్నారా? అని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జాతీయ భద్రత, దేశ సమగ్రతకు సంబంధించిన అంశాలు ఇమిడి ఉన్నప్పటికీ.. భారతీయులు పొరుగు దేశాలతో భాషా, సాంస్కృతిక వారసత్వాన్ని పంచుకుంటున్నారన్నారని పేర్కొంది. సరిహద్దుల ద్వారా వేరుగా ఉన్నా.. ఒకే భాష మాట్లాడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అభిప్రాయపడింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏంటనే విషయాన్ని తెలియజేయాలన్నది. వలసదారులను అక్రమంగా నిర్బంధించి పంపించి వేస్తున్నారన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ మనుభాయ్ పంచోలీల ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా బెంగాలీ మాట్లాడే వారిని తీసుకెళ్లి బలవంతంగా బంగ్లాదేశ్‌కు పంపిస్తున్నారని పిటిషన్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఆరోపించారు. జాతీయత నిర్ధరణ అయ్యే వరకూ పంపించకుండా వలసదారులకు ఉపశమనం కలిగించాలని కోరారు. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్



తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. బెంగాలీ మాట్లాడే వలసదారులను బంగ్లాదేశ్ పౌరులుగా అనుమానిస్తూ నిర్బంధిస్తున్నారని ఆరోపిస్తూ పశ్చిమ బెంగాల్ వెల్ఫేర్ బోర్డు దాఖలు చేసిన పిటిషన్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారు. బాధిత పార్టీలు ఎవరూ కోర్టు ముందు హాజరు కాలేదన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. వనరుల కొరత కారణంగా వాళ్లు న్యాయస్థానానికి రాకపోయి ఉండవచ్చని అభిప్రాయపడింది. న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌ను ఉద్దేశిస్తూ మాట్లాడిన మెహతా.. అమెరికా వ్యక్తులకు సాయం చేయడంతోపాటు కోర్టును ఆశ్రయించడంలో వారికి ఇటువంటి ప్రజాస్ఫూర్తి కలిగిన వ్యక్తులు తప్పకుండా సాయం చేయాలని అన్నారు. ఇందుకు జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ.. భారత్‌లోకి అక్రమ వలసదారులు ప్రవేశించకుండా అడ్డుకోవాలంటే అమెరికాలో మాదిరిగా సరిహద్దు గోడ కట్టాలనుకుంటున్నారా? అని సొలిసిటర్ జనరల్‌ను ప్రశ్నించారు. దీనికి మెహతా బదులిస్తూ.. అటువంటిదేమీ లేదన్నారు. అయితే, పిటిషనర్ ఆరోపిస్తున్నప్పటికీ.. వీటికి సంబంధించి కచ్చితమైన ఫిర్యాదులేమీ లేవని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ భద్రత, దేశ సమగ్రతకు సంబంధించిన అంశాలు ఇందులో ఇమిడి ఉన్నప్పటికీ.. బెంగాలీ, పంజాబీ భాషలు మాట్లాడే భారతీయులు పొరుగుదేశాలతో భాషా, సాంస్కృతిక వారసత్వాన్ని పంచుకుంటున్నారని, సరిహద్దుల ద్వారా వేరుగా ఉన్నా, ఒకే భాష మాట్లాడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయడంతోపాటు, వీరిని వెనక్కి పంపించేందుకు అనుసరిస్తున్న ప్రామాణిక నిర్వహణ విధానాలు ఏంటనే విషయాన్ని తెలియజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసులో గుజరాత్ ప్రభుత్వాన్ని కూడా పార్టీగా చేర్చుతున్నట్లు సుప్రీం ధర్మాసనం వెల్లడించింది.

## 'ఓటు చోరీ'తోనే నాడు ఓడిపోయా..




**ఇంటర్నెట్ డెస్క్:** 'ఓటు చోరీ' పేరుతో భాజపాతో పాటు ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేస్తోన్న కాంగ్రెస్.. బిహార్‌లో 'ఓట్ అధికార్ యాత్ర' చేపట్టింది. ఇదే సమయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీని చిక్కుల్లో పడేలా చేశాయి. గతంలో జేడీఎస్ అభ్యర్థిగా తాను ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయానని, దానికి ఓట్ల చోరీనే కారణమంటూ వ్యాఖ్యానించారు. దీంతో ముఖ్యమంత్రి తన సొంత పార్టీ తీరును బయటపెట్టారని భాజపా కౌంటర్ ఇచ్చింది. "1991లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయా. ఆ ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే ప్రతికూల ఫలితం వచ్చింది. దానిపై అడ్వకేట్ రవి వర్మ ద్వారా కేసు కూడా దాఖలు చేశా. ఆయన పైసా తీసుకోకుండా నా తరఫున పోరాడారు" అని సిద్ధరామయ్య వివరించారు. రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్‌గా చేసిన రవివర్మ కుమార్ సన్మాన కార్యక్రమంలో సీఎం చేసిన ఈ వ్యాఖ్యలు సొంత పార్టీని చిక్కుల్లో పడేశాయి. 1991 లోక్‌సభ ఎన్నికల్లో జేడీఎస్ అభ్యర్థిగా సిద్ధరామయ్య పోటీ చేయగా.. కాంగ్రెస్ తరఫున బసవరాజ్ పాటిల్ అన్వారీ పోటీ చేశారు. సుమారు 11వేల ఓట్ల మెజార్టీతో బసవరాజ్ గెలుపొందారు. ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే తాను ఓడిపోయానని ఆరోపించిన సిద్ధరామయ్య.. ఆ ఎన్నికల తీర్పును కర్ణాటక హైకోర్టులో సవాల్ చేశారు. కౌంటింగ్ అధికారులు దాదాపు 22వేల ఓట్లను చెల్లనివిగా ప్రకటించడంతోనే తాను ఓడిపోయాయని, లేదంటే అదే మెజార్టీతో గెలిచేవాడినని అప్పట్లో పేర్కొన్నారు.

**భాజపా విమర్శలు..**

సీఎం సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలను భాజపా ప్రధానంగా ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ 'ఓటు చోరీ'పై గతంలో పోరాటం చేసిన వ్యక్తి.. అదే కాంగ్రెస్ తరఫున 'ఓట్ అధికార్' యాత్రలో పాల్గొనడం విడ్డూరమని పేర్కొంది. అప్పుడు బ్యాలెట్ పేపర్లపై, ఇప్పుడు ఓటరు జాబితాపై ఆరోపణలు చేస్తున్నారంటూ భాజపా సీనియర్ నేత అమిత్ మాలవీయ కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు.

## భారత్‌లో సీఎన్‌జీ నెట్‌వర్క్ విస్తరిస్తోంది

## 2030 నాటికి భారత్‌లో 18వేల సీఎన్‌జీ స్టేషన్లు




క్లీన్ ఎనర్జీ కింద భారత్‌లో 2030 నాటికి సీఎన్‌జీ స్టేషన్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని.. దాంతో మొత్తం 18వేలకు చేరుతాయని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ వెల్లడించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో వన్ నేషన్, వన్ గ్యాస్ గ్రిడ్ పథకం కింద సాధించిన విజయాలను హైలైట్ చేశారు. 2014లో దేశంలో కేవలం 738 సీఎన్‌జీ స్టేషన్లు మాత్రమే ఉన్నాయని.. ఈ సంఖ్య నేడు 8,150కి పెరిగిందన్నారు. బస్సులు, ఆటోలు, కార్లకు సరసమైన, స్వచ్ఛమైన ఇంధనంతో శక్తిని అందిస్తోంది. 2030 నాటికి ఈ నెట్‌వర్క్ 18వేలకుపైగా స్టేషన్లకు విస్తరిస్తుందన్నారు. గత దశాబ్దంలో పట్టణ గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్ అపూర్వమైన విస్తరణను చూసిందని మంత్రి పేర్కొన్నారు. 2014లో కేవలం 55 భౌగోళిక ప్రాంతాలకే పరిమితమైన నెట్‌వర్క్ ఇప్పుడు 307 ప్రాంతాలకు విస్తరించిందని.. ఇది దాదాపు మొత్తం దేశాన్ని కవర్ చేస్తుందన్నారు. జనాభాలో 99 శాతం, భూభాగంలో 96 శాతానికి చేరుకుందన్నారు. ప్రస్తుతం 1.52 కోట్ల గృహాలు పైప్డ్ సహజ వాయువు (%ూచీ+%)తో అనుసంధానమయ్యాయని.. దాంతో వంటశాలలు సురక్షితంగా, శుభ్రంగా ఉంటాయన్నారు. ఈ వ్యవస్థకు గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్ వెన్నెముకలాంటిదని పేర్కొన్నారు. ప్రస్తుతం పైప్‌లైన్‌లు 25,429 కిలోమీటర్ల విస్తరించాయని.. నిర్మాణ పనులు కొనసాగుతున్నందున 2030 నాటికి 33,475 కిలోమీటర్లకు విస్తరిస్తాయని భావిస్తున్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ వ్యవస్థ తీరప్రాంతాల నుంచి మారుమూల పట్టణాలకు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేయడాన్ని నిర్ధారిస్తుంది. దేశం కూడా గ్రీన్ ఇంధనం వైపు కదులుతోందని కేంద్రమంత్రి పూరీ చెప్పారు. ఇప్పటివరకు 113 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ప్రారంభమయ్యాయని.. మరో 78 ప్లాంట్లు పైప్‌లైన్‌లో ఉన్నాయన్నారు. గత సంవత్సరం దాదాపు 42,800 టన్నుల సీబీజీని సేకరించారని.. ఈ సంవత్సరం బ్లెండింగ్ లక్ష్యాన్ని ఒకశాతంగా నిర్ణయించారు. దీనిని 2028 నాటికి 5 శాతానికి పెంచనున్నారు. ప్రభుత్వ డేటా ప్రకారం.. జూన్ 2025 నాటికి భారతదేశ మొత్తం స్థాపిత సామర్థ్యం 476 గిగావాట్లకు చేరుకుంది. ఇందులో 240 గిగావాట్లు థర్మల్ విద్యుత్ నుంచి వస్తాయి. ఇది మొత్తం ఉత్పత్తిలో 50.52 శాతం. శిలాజేతర ఇంధన వనరులు 235.7 గిగావాట్లు. మొత్తం సామర్థ్యంలో 49 శాతం దోహదం చేస్తాయి. ఇందులో 226.9 %+ఔ% పునరుత్పాదక శక్తి, 8.8 %+ఔ% అణుశక్తి ఉండగా.. గ్యాస్ ఆధారిత విద్యుత్ మొత్తం సామర్థ్యంలో 20 %+ఔ% దోహదపడుతుంది. గత పదకొండు సంవత్సరాలలో భారతదేశం పునరుత్పాదక ఇంధన రంగంలో గణనీయమైన పురోగతి సాధించింది. %జుూ%26 నిబద్ధతకు అనుగుణంగా 2030 నాటికి శిలాజేతర ఇంధన వనరుల నుంచి 500 %+ఔ% స్థాపిత సామర్థ్యాన్ని సాధించడానికి ఇంధన మంత్రిత్వ శాఖ కృషి చేస్తున్నది.

## బెయిల్ విచారణ 21 సార్లు వాయిదా..!

**అలహాబాద్ హైకోర్టుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీం..!**

అలహాబాద్ హైకోర్టుపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ 21 సార్లు వాయిదా కేసులో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఎన్‌వీ అంజరియా, జస్టిస్ అలోక్ ఆరాధేలతో కూడిన ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించాలని, ఈ విషయాన్ని స్వయంగా పరిశీలించాలని అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంకోర్టు కోర్టు కోరింది. పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసులను విచారించి.. త్వరగా పరిష్కరించాలని తాము పదే పదే చెప్పినట్లుగా ధర్మాసనం పేర్కొంది. ప్రస్తుతం నిందితుడికి బెయిల్ మంజూరు చేయడానికి కోర్టు నిరాకరించినప్పటికీ, రాబోయే విచారణ తేదీ రోజున హైకోర్టు కేసును పరిష్కరించాలని స్పష్టం చేసింది. కుల్‌దీప్ అనే వ్యక్తి బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ 21 సార్లు వాయిదా పడిందని.. మళ్లీ రెండునెలల తర్వాత విచారణకు వస్తుందని పిటిషన్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇటీవల ఒక నిందితుడికి బెయిల్ మంజూరు చేసిన కేసును 43 సార్లు వాయిదా వేసినట్లు న్యాయవాది ప్రస్తావించగా.. స్వయంగా పరిశీలించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తాను వ్యక్తిగతంగా అభ్యర్థించానని సీజేఐ తెలిపారు. 'ఈ కేసులో బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరిస్తూ.. కనీసం తదుపరి విచారణ తేదీన హైకోర్టు ఈ విషయంపై బెయిల్ పిటిషన్‌పై తన ఉత్తర్వులను ప్రకటిస్తుందని చెప్పనవసరం లేదు' అని ధర్మాసనం పేర్కొంది. పిటిషన్ అసంతృప్తిగా ఉంటే.. మళ్లీ సుప్రీంకోర్టుకు రావొచ్చని సీజేఐ తెలిపారు. బెయిల్‌పై విచారణను వాయిదా వేసే ధోరణిని సీజేఐ ఇటీవల ఖండించారు. సీబీఐ కేసుల్లో మూడున్నర సంవత్సరాలకుపైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టులో 43 సార్లు బెయిల్ పిటిషన్ వాయిదా పడింది. ఆగస్టు 25న కోర్టు రామ్‌నాథ్ మిశ్రా అలియాస్ రామనాథ్ మిశ్రా విజ్ఞప్తిని అంగీకరించి.. ఇతర కేసులోనూ అవసరం లేకపోతే అతన్ని విడుదల చేయాలని ఆదేశించింది

# పోటీకిసై అంటున్న యువత



**మహబూబ్ నగర్ :** స్థానిక సంస్థల ఎన్నికలపై యువ నేతలు నజర్ పెట్టారు. గ్రామాల్లో కీలకమైన సర్పం చ్, ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. గ్రామా ల్లో ఉంటూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తూనే రిజర్వేషన్లకు అను గుణంగా పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తు న్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతు న్నారు. పార్టీల నుంచి అవకాశం రాకుంటేస్వతంత్రంగానైనా బరిలో నిలిచేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకుంటున్నారు.గ్రా మాల వారిగా ఉన్న ఓట్లను పరిశీలిస్తూనే ఆ యా వర్గాల వారితో మంతనాలు జరుపుతూ పోటీకి సన్నద్ధ మవుతున్నారు. గతం లో పని చేసిన మాజీ ప్రజా ప్రతినిధులకు ధీ టుగానే పోటీ చేసేందుకు తగిన ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఉన్నత విద్యావంతులతో పాటు వ్యాపారాల్లో ఉన్నవారు ఈ పదవు లపై దృష్టిపెట్టి గట్టి ప్రయత్నాలు చేస్తున్నా రు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు కలుస్తూ పోటీకి సిద్ధం అవుతున్నారు.వనపర్తి, గద్వాల జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై యువ నేతలు నజర్ పె ట్టారు. గ్రామాల్లో కీలకమైన సర్పంచ్, ఎంపీ టీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవు తున్నారు. గ్రామాల్లో ఉంటూ పలు కార్యక్రమాలను నిర్వ హిస్తూనే రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీ చేసేందుకు ప్ర యత్నాలు చేస్తు న్నారు.ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎ స్, బీజేపీల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతు న్నారు. పార్టీల నుం చి అవకాశం రాకుంటే స్వతంత్రంగానైనా బరిలో నిలిచేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకుంటున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, మంత్రులను కలు స్తూ పోటీకి సిద్ధం అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వ హించేందుకు సిద్ధమవుతుంది. ఇప్పటికే వనపర్తి, గద్వాల జిల్లా పరిధిలో ఈ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టెందుకు అధికారులు ఆ దిశగా తమ పనులను చేసుకుంటున్నారు. ఆయా జిల్లాల పరిధి లో గ్రామాలకు అనుగుణంగా ఓటరు జాబి తా లను ప్రకటించారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులను కూడా సిద్ధం చేశారు. బ్యాలెట్ పేపర్ల పనులకు సంబందించిన ఆ ర్డర్ పనిని పూర్తి చేసే దిశలో ఉన్నారు.ప్రభు త్వం బీసీ రిజర్వేషన్ ను ప్రకటించి ఎన్నికలకు ఆదేశాలు ఇవ్వగానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే వి ధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్ల పనుల్లో నిమగ్నమయ్యారు . గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలతో పాటు మండల స్థాయి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించే విధంగా అన్ని సిద్ధం చేశారు. ప్రభు త్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుండడంతో ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎక్కువ మంది యువ నేతలు సిద్ధమవుతున్నారు.గతంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీ టీసీలుగా పనిచేసిన వారితో పాటు కొత్తతరం నేతలు ఈ ఎన్నికల్లో అదృష్టాన్ని పరీ క్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో కీలకం గా ఉన్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులపై దృష్టి పెట్టి పనులను చేసుకుంటున్నారు. ప్రధాన పార్టీ లైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.ఆయా పార్టీలో విద్యార్థి, యువజన విభాగాల్లో పనిచేసిన నేతలతో పాటు పార్టీ గ్రామ, మండల శాఖ, జిల్లా శాఖలో పనిచేసిన కీలక యువ నేతలు ఈ పోటీ కోసం ఏ ర్పట్లను చేసుకుంటు న్నారు. ప్రభుత్వం ప్రకటించే రిజర్వేషన్లకు అనుగుణంగా గ్రామాల్లో పోటీకి సిద్ధమవుతు న్నారు.సర్పంచ్, ఎంపీటీసీగా, జెడ్పీటీసీగా ఎన్ని కయితే ఐదేళ్ల పా టు పదవుల్లో ఉండే అవకాశం ఉండటంతో యువకులు ఎక్కువగా దృష్టి పెట్టా రు. ఒక్కసారి స్థానిక సంస్థల ఎన్నిక ల్లో ఎంపికయితే భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు వచ్చే అవకాశం ఉండటంతో విద్యావంతులు, చేసుకునే యువత మొగ్గు చూపుతున్నారు.ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన ముందస్తుగానే పోటీ కోసం యువ నాయకులు త మ ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఈ పదవులకు ఎంపిక అయితే రాజకీయంగా ఎదిగే అవకాశం ఉండటంతో ఎంతయినా ఖర్చు చే సేందుకు సిద్ధమవుతున్నారు. గడిచిన కొన్ని నెలలుగా గ్రామాల్లో ఉండి కార్యక్రమాల నునిర్వ హిస్తున్నారు. పూర్తిస్థాయిలో ప్రజలకు అందు బాటులో ఉంటూ సామాజిక స మీకరణాలకు అనుగుణంగా వారి మద్దతు ను కూడగట్టే ప్రయ త్నాలు చేస్తున్నారు.గ్రా మాల్లో కొంతమేర ఖర్చుపెడుతూ పోటీకి స న్నద్ధమవుతున్నారు. గ్రామాల్లో జరిగే పెళ్లిళ నుంచి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నా రు. ఒకవేళ రిజర్వేషన్ అనుకూలించకుంటే సతీమణులతో పాటు కుటుంబంలోని ఎవరినైనా పోటీలో ఉండే విధంగా ఏర్పాట్లను చేసుకుంటున్నారు. మండల పరిషత్ అధ్యక్షుడు, జడ్పిటిసీ పదవులపై దృష్టి ప్రయత్నా లు చేస్తున్నారు. పోటికోసం ఎక్కువ మంది ప్రయత్నాలు చేస్తున్నారు.అధికార పార్టీ నుంచే కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి కూడా పోటీ కోసం ఎక్కువ మంది సి ద్ధమవుతున్నారు. ప్రభుత్వం ఈ ఎన్నిక లపై తీసుకునే నిర్ణయం ఆధారంగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. కొంత మంది యువ నేతలు ఈ పార్టీల నుంచి అవకాశం రాకుంటే స్వతంత్రంగానైనా పోటీకి సన్నద్ధమవు తున్నారు.గ్రామ స్థాయిలో సర్పంచ్ కీలకం కావడం వల్ల పనులు చేసే అవకాశం ఉంటుందని వారు భావిస్తున్నారు. పదవిలో ఉంటే అవకాశాలు ఎక్కువగా వస్తాయని ఈ పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మొత్తంగా జిల్లా పరిధిలో స్థానిక సంస్థలు ఎప్పు డు నిర్వహించిన సీనియర్ నేతలకు మాత్రం యువత నుంచి ఈ దఫా పోటీ తప్పే పరిస్థితి లేదు.

# దారి మళ్లుతున్న సీఎంఆర్ఎఫ్ ఫండ్స్




**నల్గొండ :** ఆపదలో ఉన్నప్పుడు.. వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ పేరుతో ఆర్థిక సహాయం చేస్తూ ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో వివిధ కారణాలవల్ల ఆసుపత్రుల పాలైనవారు.. చికిత్స చేయించుకున్న తర్వాత ప్రభుత్వ సహాయం కోసం సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. దరఖాస్తులను పరిశీలించి.. వైద్య ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా అంచనావేసి.. ప్రభుత్వం తన తరఫున ఆర్థిక సహాయం అందిస్తూ ఉంటుంది. అయితే ఎంతో గొప్ప లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకంలో కొందరు పందికొక్కు లు ప్రవేశించారు. ఫలితంగా ఈ పథకం లక్ష్యాన్ని పక్కదారి పట్టించారు. ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులను సొంతానికి వాడుకొని.. లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టారు.సూర్యాపేట జిల్లా కోదాడలో సీఎం అఫ్ చెక్కుల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ కుంభకోణాన్ని సిసిఎస్ పోలీసులు చేదించారు. చెక్కుల కుంభకోణంలో ఆరుగురు సభ్యులున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి కోదాడ పట్టణ పరిధిలో పలువురికి 44 చెక్కులు మంజూరు కాగా.. అందులో 38 చెక్కులను ఈ ముఠా విత్ డ్రా చేసింది.మరో ఆరు చెక్కులను డ్రా చేయడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఏకంగా తొమ్మిది లక్షల నగదు.. 6 స్మార్ట్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.కోదాడ పట్టణంలో పలువురు రాజకీయ నాయకులు ఈ చెక్కులను కాజేయడానికి ఒక ముఠాగా ఏర్పడ్డారు. సీఎంఆర్ పథకానికి అప్లై చేసుకున్న లబ్ధిదారుల వివరాలను తమకు అనుకూలంగా వీరు మార్చేసేవారు. ఆ తర్వాత ఆ డబ్బులను వేరే ఖాతాలోకి మళ్లించేవారు. కొంతకాలంగా ఈ ముఠా ఈ దంతాను దర్జాగా కొనసాగిస్తుంది. సిఎంఆర్ఎఫ్ చెక్కులు సంబంధిత ప్రజా ప్రతినిధి కార్యాలయానికి రావడమే ఆలస్యం.. ఆ చెక్కులను పంపిణీ చేస్తామని మీరు తీసుకుంటారు. ఆ తర్వాత ఆ చెక్కులను దరఖాస్తు చేసుకున్న వ్యక్తిని కాదని.. అతడి ఇంటి పేరుకు దగ్గరగా ఉండే వ్యక్తుల ఖాతాకు నగదు బదిలీ చేస్తారు. బ్యాంకు ఖాతా నెంబర్ పూర్తిగా మార్చేసి అసలు వ్యక్తి ఖాతాలో కాకుండా.. తమ ముఠాలో ఉన్న వ్యక్తి ఖాతాలోకి డబ్బులను బదిలీ చేస్తున్నారు. ఆ తర్వాత ఆ డబ్బులు విత్ డ్రా చేసుకొని వాటాలు వేసుకొని పంచుకుంటున్నారు. ఇటీవల ఓ లబ్ధిదారుడికి చెక్కు మంజూరైన.. అతడికి ఇవ్వలేదు. ఈ విషయాన్ని అతడు పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా.. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

# భాగ్యనగరానికి బీచ్...



**హైదరాబాద్ :** పర్యాటకులను ఆకర్షించే అద్భుతమైన చారిత్రక కట్టడాలు, సంస్కృతికి హైదరాబాద్ ప్రసిద్ధి చెందింది. అయితే, సముద్ర తీరం లేకపోవడంతో బీచ్ అనుభూతిని పొందాలంటే నగరవాసులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇకపై ఆ అవసరం లేదు. ముత్యాల నగరానికి త్వరలో కృ త్రిమ బీచ్ అందాలు తోడవ్వబోతున్నాయి.ఈ కృత్రిమ బీచ్‌ను నిజమైన బీచ్‌కు ఏమాత్రం తగ్గకుండా రూపొందించనున్నారు. ఇక్కడ సందర్శకుల కోసం అనేక ఆకర్షణీయమైన ఏర్పాట్లు చేయబోతున్నా రు. జల విలాసాలు... ఈ ప్రాజెక్టులో ము ఖ్యంగా ఆకట్టుకునే అంశం నీటిపై తేలియాడే విల్లాలు. వీటితో పాటు హోటళ్లు, రెస్టారెంట్లు కూడా ఏర్పాటు చేస్తారు. సాహస క్రీడలు... థ్రిల్ కోరుకునే వారి కోసం బంగీ జంపింగ్, స్కేటింగ్, సెయిలింగ్ వంటి సాహస క్రీడలు అందుబాటులో ఉంటాయి.వీటికి తోడు ప్రత్యేకంగా వింటర్ స్పోర్ట్స్‌ను కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. కుటుంబ వినోదం... కుటుంబంతో కలిసి ఆనందించేందుకు వీలుగా పార్కులు, పిల్లల ఆట స్థలా లు, సైక్లింగ్ జోన్లు, జాగింగ్ ట్రాక్లు ఉంటా యి. అదనపు ఆకర్షణలు.. ఫుడ్ కోర్టులు, థియేటర్లు, అలంకార ఫౌంటెన్లు, వేవ్ పూల్స్ వంటి విశ్రాంతి స్థలాలు సందర్శకులను కట్టిపడేస్తాయి. అన్ని రకాల సదుపాయాలతో ఇది కేవలం ఒక బీచ్గా కాకుండా, ఒక సంపూర్ణ వినోద కేంద్రంగా మారబోతోంది.ఔటర్ రింగ్ రోడ్కు సమీపంలో ఉండటంతో నగరంలో ఎక్కడి నుంచైనా సులభంగా చేరుకునే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ పర్యాటక రంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.హైదరాబాద్‌లో మొట్టమొదటి అర్టిఫిషియల్ బీచ్ ఈ ఏడాది డిసెంబర్‌లో కొత్వాల్ గూడ వద్ద ప్రారంభం కానుంది. రూ.225 కోట్ల బడ్జెట్‌తో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్, సముద్ర తీర అనుభవాన్ని అందించే మానవ నిర్మిత సరస్సు. ఇక్కడ అడ్వెంచర్ స్పోర్ట్స్, ఫ్లోటింగ్ విల్లాస్, వేవ్ పూల్స్ వంటి సౌకర్యాలతో నగరవాసులకు వారాంతపు వినోదాన్ని అందించనుంది.సుమారు 35 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ అర్టిఫిషియల్ బీచ్, సముద్ర తీరాన్ని పోలిన అనుభవాన్ని అందించేలా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ డీపీఆర్ ఇప్పటికే సిద్ధమైంది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్‌టీడీసీ) ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్ర టూరిజం రంగంలో కీలకమైన అడుగుగా చెబుతున్నారు. ఈ అర్టిఫిషియల్ బీచ్ కేవలం ఇసుక , నీటితో మాత్రమే పరిమితం కాదు. ఇందులో ఫ్లోటింగ్ విల్లాస్, స్టార్-కేటగిరీ హోటళ్లు, వేవ్ పూల్స్, ఫుడ్ కోర్టులు, థియేట్రికల్ వేదికలు, డెకరేటివ్ ఫౌంటైన్స్, పార్కులు, సైక్లింగ్ ట్రాక్‌లు, స్కేటింగ్, బంజీ జంపింగ్, సెయిలింగ్, సిమ్యులేటెడ్ వింటర్ స్పోర్ట్స్ వంటి సౌకర్యాలు ఉంటాయి. ఈ సౌకర్యాలు కుటుంబాలకు ఒక రోజంతా ఆనందించే అనుభవాన్ని అందించేలా సిద్ధం చేస్తారు. తెలంగాణలో టూరిజం రూ. 15,000 కోట్ల స్థాయిలో ఉంది. ఈ అర్టిఫిషియల్ బీచ్ ప్రాజెక్ట్ హైదరాబాద్‌ను గ్లోబల్ టూరిజం మ్యాప్‌లో ఒక ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ నగరవాసులకు నగరం వెలుపల ప్రయాణం చేయకుండానే వారాంత వినోదాన్ని అందించడంతో పాటు, హైదరాబాద్‌ను ఒక డైనమిక్ అర్బన్ రిట్రీట్‌గా రూపొందించనుంది.

## ఇది కదా అసలు నిజం..

## రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ట్వీట్

-మొదటిపేజీ తరువాయి



కేటీఆర్ మండిపడ్డారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు) పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణ భారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందంటూ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కేటీఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రూ.3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ.225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని కేటీఆర్ దుయ్యబట్టారు.

## యూరియా సరఫరాలో

## ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకోనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పుకొచ్చారు. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అలాగే మంత్రి తుమ్మల వరదల కారణంగా జరిగిన పంట నష్టంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇవాళ(శుక్రవారం) సాయంత్రానికి నిర్దిష్టమైన లెక్కలతో పంట నష్టం వివరాలు అందించాలని ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని సూచించారు. అనంతరం వరద బాధిత ప్రాంతాల కలెక్టర్లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

## కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలి

-మొదటిపేజీ తరువాయి

చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

## బీజేపీ, బీఆర్ఎస్... విలీనమేనా?

-మొదటిపేజీ తరువాయి

అనుకోని కలిశారు. వారిద్దరు మాత్రమే కాదు కమలం, కారు కూడా త్వరలో కలిసిపోతున్నాయి. 2028 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఇదే జరుగుతుంది.. ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయి. అందువల్లే బిజెపి నాయకులు గులాబీ నాయకుల మీద.. గులాబీ నాయకులు బిజెపి నాయకుల మీద విమర్శలు చేయడం లేదని రాజకీయ విశ్లేషణలు సాగుతున్నాయి. ఇందులో ఎంతవరకు నిజం ఉందో తెలియదు గాని.. ఈ తరహా విశ్లేషణలకైతే అడ్డు అదుపు లేకుండా పోతోంది. వీటిని అటు బిజెపి నాయకులు గాని.. ఇటు గులాబీ పార్టీ నాయకులు గాని ఖండించడం లేదు.. దీంతో వీటి వ్యాప్తికి అడ్డుకట్ట పడడం లేదు.ఇటీవల జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత పలుమార్లు మీడియాతో మాట్లాడారు. కొన్ని ప్రైవేట్ న్యూస్ చానల్స్ లో ముఖాముఖిగా మాట్లాడారు. ఇందులో కారు, కమలం దోస్తీకి సంబంధించిన చర్చ వచ్చింది. గతంలో తాను జైల్లో ఉన్నప్పుడు ఈ ప్రతిపాదన వచ్చిందని.. దానిని తను అడ్డుకున్నట్టు కవిత ప్రకటించారు. అయితే ఇప్పుడు కవితకు, కల్వకుంట్ల తారక రామారావుకు రాజకీయంగా విభేదాలు ఏర్పడ్డాయి. ఈ అన్నాచెల్లెళ్ల మధ్య అగాధం పూడ్చలేని స్థాయికి చేరుకుంది. దీంతో ఎవరి రాజకీయ భవిష్యత్తును వారు వెతుక్కుంటూ ప్రయాణం సాగిస్తున్నారు..జాతీయ రాజకీయాలను కాస్త పక్కన పెడితే.. తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల కాలంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అందులో ప్రధానంగా వినిపిస్తున్న చర్చ బిజెపి, కారు పార్టీ కలిసి పోతాయని.. గులాబీ బాస్ కుమార్తె మద్యం వ్యవహారంలో జైలు శిక్ష అనుభవిస్తున్నప్పుడు కమలం, కారు దోస్తీ గురించి చర్చ జరిగిందట. ఒకానొక సందర్భంలో కారు పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు.. తన సోదరికి బెయిల్ ఇప్పిస్తే.. ఈ కేసు నుంచి తప్పిస్తే తన పార్టీని కమలంలో విలీనం చేస్తానని మాట కూడా ఇచ్చాడట. ఇదే విషయాన్ని ఇటీవల ఓ పార్లమెంట్ సభ్యుడు బయటపెట్టారు.. దానిని గులాబీ పార్టీ నాయకులు ఖండించినప్పటికీ.. అంతర్గతంగా జరిగింది అదే అని చర్చ మొదలైంది. అంతేకాదు ఇటీవల జాగృతి అధినేత్రి కూడా కారు, కమలం దోస్తీ గురించి మాట్లాడారు.. అయితే దానికి తాను ఒప్పుకోలేదని కుండ బద్దలు కొట్టారు.ఈ పరిణామాలు జరగబోయే విలీనానికి సూచికలని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వాటికి బలం చేకూర్చుతూ కేటీఆర్, బండి సంజయ్ గురువారం పరస్పరం తారసపడ్డారు. కుశల ప్రశ్నలు వేసుకున్నారు.. ఉప్పు నిప్పులాగా ఉండే వీరిద్దరూ పరస్పరం ఎదురు పడటం.. కుశల ప్రశ్నలు వేసుకోవడం ఒకరకంగా చూసేవారికి ఆనందాన్ని కలిగించింది.. అయితే ఈ కలయికను ఏదో యాదృచ్ఛికంగా జరిగింది అనుకోవద్దని.. దీని వెనక చాలానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.. ఎందుకంటే తెలంగాణలో పాగా వేయాలని కమలం పార్టీ అనుకుంటున్నది. క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పార్టీకి అనుకున్నంత బలం లేదు. అలాంటప్పుడు కారుతో దోస్తీ కడితే తెలంగాణలో సంయుక్తంగా అధికారం దక్కించుకోవచ్చనేది కమలం పార్టీ ప్లాన్. అయితే ఇది వర్క్ అవుట్ అవుతుందా? లేదా? అనే ప్రశ్నలకు సమాధానం త్వరలోనే లభిస్తుంది. కమలంతో దోస్తీకి కేటీఆర్ కూడా సుముఖంగా ఉన్నారని ప్రచారం జరుగుతున్నది. ఇప్పుడు పార్టీలో పెతనం కూడా కేటీఆర్ దే కావడంతో.. అంతిమంగా ఆయన ఏం చెబితే అదే ఫైనల్ అవుతుందని తెలుస్తోంది. ఇప్పటికైతే ఇలానే సాగుతున్నాయి చర్చలు. భవిష్యత్ కాలంలో ఏ వైపు టర్న్ తీసుకుంటాయి.. ఎలా మారిపోతాయి అనేది చూడాల్సి ఉంది. నాడు కవిత తిరస్కరించింది కాబట్టి.. ఇప్పుడు కమలంతో దోస్తీని తాను నెరవేర్చబోతానని కేటీఆర్ భావిస్తున్నట్టు.. అందులో భాగంగానే కమలం పార్టీతో కలిసిపోతున్నట్టు కనిపిస్తోందని రాజకీయ విశ్లేషణలు సాగుతున్నాయి.. అయితే ఇందులో ఇంతవరకు నిజం ఉందో తెలియదు గానీ.. కవిత మాట్లాడిన మాటలకు కేటీఆర్ చేస్తున్న చేష్టలు వ్యతిరేకంగానే ఉన్నాయి. రోజులు గడిస్తే గాని ఇటువంటి విషయాలపై క్లారిటీ రాదు.. ఏది ఏమైనప్పటికీ రాజకీయాలలో శాశ్వతమైన మిత్రులు ఉండరు. అలాగే శాశ్వతమైన శత్రువులు కూడా ఉండరు. స్థూలంగా చెప్పాలంటే రాజకీయం అనేది ఒక వైకుంఠపాళీ లాంటిది. ఎవరి అవసరాలకు తగ్గట్టుగా వారు అడుగులు వేస్తుంటారు. ఆ అడుగులను వారు సుస్థిరం చేసుకుంటారు. దీనికోసం ఎంతకైనా తెగిస్తారు. ఎక్కడదాకయినా వెళ్తారు. ఇందులో బిజెపి ప్రథమం కాదు. భారత రాష్ట్ర సమితి చివరిది కాదు.

# వాల్‌నట్స్‌ను నానబెట్టి తింటున్నారా?



వాల్‌నట్స్ ఆరోగ్యానికి మంచివని మనకు తెలుసు. కానీ, వాటిని నేరుగా తినడం కంటే నానబెట్టి తింటే ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతారు. వాల్‌నట్స్‌ను నానబెట్టడం వల్ల వాటిలో ఉండే పోషకాలు శరీరానికి సులభంగా అందుతాయి. ఇది మెదడు, జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. మెదడు ఆరోగ్యం: వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. జ్ఞాపకశక్తిని పెంచుతాయి. జీర్ణక్రియ: నానబెట్టిన వాల్‌నట్స్‌లో ఎంజైమ్‌లు చురుగ్గా మారతాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగుపరుస్తాయి. పోషకాలను శోషించుకోవడంలో సహాయపడతాయి. మలబద్ధకం సమస్య ఉన్నవారికి ఇది చాలా మంచిది. గుండె ఆరోగ్యం: ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. బరువు తగ్గించడం: వాల్‌నట్స్‌లో ప్రొటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి ఎక్కువ సమయం ఆకలి వేయకుండా చేస్తాయి. దీనివల్ల బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది. మధుమేహ నియంత్రణ: వాల్‌నట్స్‌లో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిది. మంచి నిద్ర: వాల్‌నట్స్‌లో మెలటోనిన్ అనే హార్మోన్ ఉంటుంది. ఇది నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది.


## బ్రేక్‌ఫాస్ట్‌లో అన్నం తింటున్నారా?



ఉదయాన్నే అల్పహారం కాకుండా చాలా మంది డైరెక్ట్‌గా అన్నమే తింటూ ఉంటారు. అయితే ఇలా మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్‌లో బియ్యంతో చేసిన అన్నం తినటం వల్ల శరీరంలో జరిగే మార్పులేంటంటే.. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్‌లో అన్నం తినడం వల్ల కొందరికి మలబద్ధకం సమస్య వస్తుంది. కాబట్టి ఈ సమస్య ఉన్నవాళ్లు ఉదయాన్నే అన్నం తినకపోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు. కానీ, ఇలా మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్‌లో అన్నం తినటం వల్ల లాభాలు అనేకం ఉన్నాయని చెబుతున్నారు.ఉదయాన్నే అన్నం తినటం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. బరువు తగ్గాలనుకుంటే ఉదయాన్నే లిమిట్ గా అన్నం తినడం మంచిది. అన్నం తీసుకోవడం వలన శరీరాన్ని శక్తివంతంగా ఉంచుకోవచ్చు. దాంతో పాటుగా ఇమ్యూనిటీని కూడా పెంచుకోవచ్చు అంటున్నారు. అన్నం తింటే అధిక రక్తపోటు సమస్య తగ్గుతుంది. గుండె జబ్బులు కూడా రాకుండా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెప్పారు. అలాగే కణాలని దెబ్బతీస్తే ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తుంది. అన్నం కార్బోహైడ్రేట్లకు మంచి మూలం. ఇవి శరీరానికి కావాల్సిన శక్తిని అందించడానికి సహాయపడతాయి. అలాగే రోజంతా యాక్టివ్‌గా ఉంచుతుంది. రోజంతా పనిచేయడానికి శక్తి లభిస్తుంది. అన్నంలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాల ఐచీూ ను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. ఇది మీ ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలను తగ్గిస్తుంది. మెదడుకు శక్తిని అందించే గ్లూకోజ్?కు అన్నం బెస్ట్ ఆప్షన్. బ్రేక్‌ఫాస్ట్‌లో అన్నం తినడం వల్ల మీరు మరింత ఏకాగ్రతతో, స్పష్టంగా ఆలోచించగలరని నిపుణులు అంటున్నారు. ఉదయం పూట అన్నం తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అన్నంలో ఫైబర్, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్‌లో అన్నం తినేవాళ్లు మితంగా మాత్రమే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అలాగే, మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ తప్పనిసరిగా సమయానికి తినాలని నిపుణులు చెబుతున్నారు. అలాగే అల్పాహారాన్ని కాస్త హెవీగా తీసుకోవాలి. రాత్రి ఆలస్యంగా తినడం మానుకోవాలి. ఉదయాన్నే త్వరగా తినాలి.. ఇలా వీటిని ఫాలో అయితే హెల్తీగా ఉండొచ్చు.

## అరటిపండుపై మిరియాల పొడి వేసుకుని తింటే ఎన్ని లాభాలో?





అరటిపండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మిరియాలు ఎంజైమ్‌ల విడుదలను పెంచుతాయి. ఫలితంగా జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. మలబద్ధకం, అసిడిటీ వంటి సమస్యలకు ఇది మంచి మందు. రోగనిరోధక శక్తి: మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడతాయి. జలుబు, దగ్గు, ఫ్లూ నుండి రక్షణను అందిస్తుంది. బరువు నియంత్రణ: బరువు తగ్గాలనుకునే వారికి ఇది బెస్ట్ సొల్యూషన్. అరటిపండు శరీరానికి శక్తిని ఇస్తుంది. పెప్పర్ జీవక్రియను వేగవంతం చేస్తుంది. శరీరంలోని కొవ్వును వేగంగా కరిగిస్తుంది. ఈ రెండింటినీ కలిపి తినటం వల్ల ఎక్కువ కాలం ఆకలికి దూరంగా ఉంచుతుంది. ఇది బరువు నియంత్రణలో సహాయపడుతుంది. చర్మ సంరక్షణ: అరటిపండులోని విటమిన్లు, మిరియాలలోని యాంటీఆక్సిడెంట్లు చర్మానికి అంతర్గతంగా పోషకాలను అందిస్తాయి. ఈ పరిహారం శరీరం నుండి విషాన్ని తొలగిస్తుంది. ఫలితంగా చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంటుంది. మానసిక ఆరోగ్యం: అరటిపండులో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది.

## గర్భిణీలు లవంగం మొగ్గలు పొరబాటున కూడా ముట్టుకోకూడదు..



లవంగం దాదాపు ప్రతి ఇంటిలో కనిపించే ఒక సుగంధ ద్రవ్యం. లవంగాలు ఆహార రుచి, వాసనను రెట్టింపు చేయడమే కాకుండా, వీటిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.అయితే లవంగాలను ఎల్లప్పుడు సరైన పరిమాణంలో మాత్రమే తీసుకోవాలి. ఎందుకంటే వీటి అధిక వినియోగం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. లవంగాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు అన్నీఇన్నీకావు. ఇవి అనేక వ్యాధులకు దివ్యౌషధం. కానీ ఎక్కువగా లవంగాలు తీసుకుంటే మాత్రం సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి లవంగం తినడానికి సరైన సమయం ఏమిటో? ఎలా తీసుకోవాలో? లవంగాలలో యూజెనాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఈ సమ్మేళనాలు సహజ నొప్పి నివారిణిగా పనిచేస్తాయి. ముఖ్యంగా పంటి నొప్పి, తలనొప్పి సమయంలో లవంగాల నూనెను పూయడం లేదా లవంగాలను నమలడం వల్ల ఉపశమనం లభిస్తుంది. అలాగే కడుపు సమస్యలలో లవంగాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని వైద్యులు అంటున్నారు. ఇవి గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం నుంచి ఉపశమనం కలిగిస్తాయి. భోజనం తర్వాత ఒకటి లేదా రెండు లవంగాలను నమలడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. లవంగాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి వ్యాధులతో పోరాడే శక్తిని ఇస్తాయి. ముఖ్యంగా జలుబు, దగ్గు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. లవంగాలలో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు నోటిలోని బ్యాక్టీరియాను చంపి, శ్వాసను తాజాగా ఉంచుతాయి. అందుకే లవంగాలను అనేక టూత్‌పేస్టులలో ఉపయోగిస్తారు. లవంగాలను అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో చికాకు, ఆమ్లత్వం, అలెర్జీలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గర్భధారణ సమయంలో వైద్యుల సలహా మేరకు మాత్రమే లవంగాలు తినాలి. ఎందుకంటే అవి గర్భాశయానికి ముప్పు తలపెడతాయి. లవంగాల నూనెను చర్మానికి నేరుగా పూయడం వల్ల చికాకు కలుగుతుంది. దీన్ని ఎల్లప్పుడూ మరొక నూనెతో కలిపి వాడాలి. అలాగే, పూసే ముందు ప్యాచ్ టెస్ట్ చాలా అవసరం. లవంగాలు రక్తాన్ని పలుచన చేస్తాయి. కాబట్టి శస్త్రచికిత్స చేయించుకునేవారు, ఇప్పటికే తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నవారు లవంగాలు తినడం మానేయాలి. వైద్యుల సలహాతో మాత్రమే వీటిని తీసుకోవాలి. లవంగాలను ఎల్లప్పుడూ పరిమిత పరిమాణంలో మాత్రమే ఆహారంలో తీసుకోవాలి. రోజుకు ఒకటి లేదా రెండు లవంగాలు సరిపోతాయి. వీటితో టీ తాగవచ్చు. భోజనం తర్వాత మౌత్ రిఫ్రెషనర్‌గా ఒకటి నోట్లో వేసుకుని నమలవచ్చు.

## బిజినెస్

### లాభాల్లో మొదలైన మార్కెట్లు



వరుసగా రెండు రోజుల నష్టాల తర్వాత భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం (ఆగస్టు 29, 2025) లాభాలతో ప్రారంభమయ్యాయి. మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితికి కొంత విరామం లభించినట్లు కనిపిస్తోంది.ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 130 పాయింట్లు లాభపడి 80,209 వద్ద, నిఫ్టీ 43 పాయింట్లు వృద్ధి చెంది 24,537 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. ఈ సానుకూల ధోరణి ఇన్వెస్టర్లకు కొంత ఊరటనిచ్చింది. నేటి మార్కెట్లలో కొన్ని ప్రముఖ కంపెనీల షేర్లు లాభాలను నమోదు చేశాయి. ప్రస్తుతానికి లాభాల్లో ఉన్న షేర్లలో హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ×ుజ, ట్రెంట్, మరియు కోటక్ బ్యాంక్ ఉన్నాయి. ఈ షేర్లు మార్కెట్ పుంజుకోవడానికి సహాయపడ్డాయి. అయినప్పటికీ, అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ, ఆర్థిక పరిస్థితులు మార్కెట్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరిగి అధికారంలోకి వస్తే విధించే 'టారిఫ్స్' (పన్నులు)పై ఉన్న భయాలు ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేయవచ్చు. ఈ భయాల నేపథ్యంలో, నేటి లాభాలు ఎంతకాలం కొనసాగుతాయో వేచి చూడాలి. ప్రస్తుత లాభాలు మార్కెట్లలో తాత్కాలిక పునరుద్ధరణ కావచ్చు లేదా ఒక సానుకూల ధోరణికి సంకేతం కావచ్చు. అయితే, డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లకు సంబంధించిన ప్రకటనలు మార్కెట్లను మళ్లీ నష్టాల్లోకి నెట్టే అవకాశం ఉంది. ప్రపంచ వాణిజ్యంపై టారిఫ్‌లు తీవ్ర ప్రభావం చూపుతాయి కాబట్టి, ఇన్వెస్టర్లు భవిష్యత్తు పరిణామాలపై దృష్టి పెట్టి ఉన్నారు. నేటి లాభాలు కొనసాగుతాయా? లేదా మళ్లీ నష్టాల్లోకి జారుకుంటాయా? అనేది రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది. ఈ అనిశ్చిత పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### కార్లు, తనఖా రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించిన బ్యాంక్ ఆఫ్ బరోడా




ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ బరోడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. ఎంపిక చేసిన కార్లు, తనఖా రుణాలపై 0.25 శాతానికి పైగా రేట్ల కోత నిర్ణయాన్ని బ్యాంకు తీసుకుంది. ఇటీవల భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఆర్థిక విస్తరణకు సహాయపడే క్రెడిట్ వృద్ధిని పెంచాలని పిలుపునిస్తున్న సమయంలో బ్యాంక్ ఆఫ్ బరోడా(బీఓబీ) వడ్డీ తగ్గించింది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా పండుగ సీజన్ మొదలవడంతో అందుకనుగుణంగా కస్టమర్లకు తక్కువ వడ్డీకే రుణాలివ్వాలని నిర్ణయించామని బ్యాంకు గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ తగ్గింపుతో ఇతర బ్యాంకులతో పోలిస్తే తమ బ్యాంకు రుణాలు తక్కువ వడ్డీకే లభిస్తాయని బీఓబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ ముదలియార్ అన్నారు. సవరణల తర్వాత బ్యాంకు నుంచి తీసుకున్న కార్ల రుణాలపై వడ్డీ రేట్లు ఇప్పుడు 8.15 శాతం నుంచి ప్రారంభమవుతాయి. ఇది వరకు కార్ల రుణాలపై 8.40 శాతం వడ్డీ ఉండేది. తనఖా రుణాలపైనా వడ్డీ రేట్లు గతంలో 9.85 శాతం ఉండగా, తగ్గించిన తర్వాత 9.15 శాతం నుంచి ప్రారంభమవుతాయని బ్యాంకు వెల్లడించింది.

# చైనా స్మార్ట్‌ఫోన్ సంస్థకు యాపిల్, శాంసంగ్ షాక్




ప్రముఖ చైనా స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియోమీకి టెక్ దిగ్గజాలైన యాపిల్, శాంసంగ్ గట్టి షాక్ ఇచ్చాయి. తమ ప్రీమియం ఫోన్లను లక్ష్యంగా చేసుకుని, వాటిని పోలుస్తూ షియోమీ చేసిన ప్రకటనలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ రెండు కంపెనీలు వేర్వేరుగా లీగల్ నోటీసులు జారీ చేశాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో షియోమీ తన ఫ్లాగ్‌షిప్ మోడల్ 'షియోమీ 15 అల్ట్రా'ను ప్రమోట్ చేస్తూ కొన్ని ప్రకటనలు చేసింది. ముఖ్యంగా ఏప్రిల్ ఫూల్స్ డే రోజున వార్తాపత్రికల్లో పూర్తి పేజీ యాడ్స్ ఇచ్చి, యాపిల్ ఐఫోన్ 16 ప్రో మాక్స్ కెమెరా తమ ఫోన్ ముందు సరిపోదంటూ ఎగతాళి చేసింది. అంతకుముందు మార్చిలో జరిగిన ఇండియా లాంచ్‌లో కూడా ఐఫోన్ కెమెరాను 'క్యూట్' అంటూ వ్యాఖ్యానించింది. శాంసంగ్ ప్రీమియం ఫోన్లను ఉద్దేశించి కూడా ఇలాంటి ప్రచారమే చేసింది. ఈ తరహా ప్రకటనలు వ్యాపార పోటీ పరిధిని దాటి, తమ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా ఉన్నాయని యాపిల్, శాంసంగ్ ఆరోపిస్తున్నాయి. పోటీదారుల పేర్లను నేరుగా ప్రస్తావిస్తూ, వారి ఉత్పత్తులను కించపరిచేలా ప్రచారం చేయడాన్ని 'యాంబుష్ మార్కెటింగ్' అంటారు. ఈ విధానంపైనే ఆ రెండు కంపెనీలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'సాధారణంగా స్పెసిఫికేషన్లను పోల్చుకోవచ్చు. కానీ, ప్రత్యర్థి కంపెనీ పేరును నేరుగా వాడకూడదు. దానికి బదులుగా 'పోటీదారుల ఫోన్లు' అని చెప్పాలి' అని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఒక వ్యక్తి తెలిపారు. భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో బడ్జెట్ బ్రాండ్‌గా పేరున్న షియోమీ, ఇటీవలి కాలంలో ప్రీమియం సెగ్మెంట్‌లో పట్టు సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడీసీ) నివేదిక ప్రకారం, 2025 రెండో త్రైమాసికంలో భారత మార్కెట్లో శాంసంగ్ 14.5% వాటాతో అగ్రస్థానంలో ఉండగా, షియోమీ (9.6%), యాపిల్ (7.5%) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రీమియం మార్కెట్లో తన వాటాను పెంచుకోవడానికే షియోమీ ఈ దూకుడు ప్రచార వ్యూహాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ లీగల్ నోటీసులపై షియోమీ ఇంకా స్పందించాల్సి ఉంది.

# పసిడి ప్రియులకు షాక్..



పసిడి ధరలు ఆల్ టైం రికార్డ్ స్థాయి సమీపంలోనే ట్రేడ్ అవుతున్నాయి. అదే బాట లో వెండి పయనిస్తోంది. ఇలా బంగారం, వెండి ధరలు పెరగడానికి ప్రధాన కారణం అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులే. డాలర్ విలువ తగ్గే కొద్దీ బంగారం ధర పెరుగుతుంది. అంతేకాదు మరోవైపు ప్రపంచ దేశాల్లో ట్రంప్ తెరలేపిన వాణిజ్యం యుద్ధం, రష్యా యుక్రెయిన్ యుద్ధం వంటి అనేక రకాలతో బంగారం, వెండి ధరలపై విపరీతమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. మరోవైపు పెట్టుబడిదారులు బంగారం పై పెట్టుబడి పెట్టడానికి ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పసిడి ధరలకు రెక్కలు వచ్చేశాయి. నేను సైతం అంటోంది వెండి. ఈ నేపథ్యంలో ఈ రోజు ఆగస్టు 29వ తేదీ శుక్రవారం తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశంలో ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. ఈరోజు తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరమైన హైదరాబాద్ లో 10 గ్రాముల (తులం) 22 క్యారెట్ల బంగారం ధర రూ. 10 పెరిగి రూ. 94,060 లుగా ఉంది. ఈరోజు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 10 లు పెరిగి 10 రూ. 1,02,610లకు చేరుకుంది. ఇవే ధరలు విజయవాడ, విశాఖ పట్నం, పొద్దుటూరు, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రధాన నగరాల్లో కూడా కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 10,2760లుగా ఉంది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 94,210గా ఉంది.దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం 1,02,610లు ఉండగా.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.94060గా కొనసాగుతోంది. చెన్నైలో 10 గ్రాముల బంగారం ధర 24 క్యారెట్ల ధర రూ. 1,02,610లకు చేరుకుంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.94060గా ఉంది. ఇవే ధరలు బెంగళూరు, కేరళ, కోల్‌కతా, పూణే వంటి ప్రధాన నగరాల్లో కూడా కొనసాగుతున్నాయి. వెండిని ఆభరణాలు, నాణేలు, వంటపాత్రల తయారీ కోసం మాత్రమే కాదు రసాయనిక చర్యలలో ఉత్ప్రేరకంగా కూడా ఉపయోగిస్తున్నారు. రోజు రోజుకీ వెండిని ఇతర ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీలో కూడా ఎక్కువగా వినియోగిస్తుండం పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలో వెండి ధరలకు రెక్కలు వచ్చాయి. పసిడి బాటలోనే పయనిస్తూ పై పైకి చేరుకుంటుంది. అయితే ఈ రోజు వెండి ధర స్వల్పంగా తగ్గింది. నేడు హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లో కేజీ వెండి ధర స్వల్పంగా అంటే వంద రూపాయలు మేర తగ్గింది.

## స్పోర్ట్స్

# 'టీమిండియా బెస్ట్ కెప్టెన్ అతడే.. సాధారణ జట్టుతో అద్భుత విజయాలు'



టీమిండియాకు ఎంతో మంది ఇప్పటి వరకు కెప్టెన్లుగా పనిచేశారు. అయితే, వీరిలో ప్రపంచకప్ టైటిల్స్ అందించిన సారథులు మాత్రం ప్రత్యేకం. 1983లో కపిల్ దేవ్ తొలిసారి భారత్‌ను వన్డే వరల్డ్‌కప్ టోర్నీలో గెలిపించి ఐసీసీ ట్రోఫీని అందించగా.. 2007లో మహేంద్ర సింగ్ ధోని తొట్టతొలి టీ20 ప్రపంచకప్‌లో టీమిండియాను చాంపియన్‌గా నిలిపాడు. జట్టు పరివర్తన దశలో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న ధోని.. 2011లో సొంతగడ్డపై భారత్‌కు వన్డే వరల్డ్‌కప్ కూడా అందించాడు. ఆ తర్వాత రెండేళ్లకు అంటే.. 2013లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ కూడా గెలిచాడు. ఇక ధోని తర్వాత మళ్లీ రోహిత్ శర్మ భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన కెప్టెన్‌గా నిలిచాడు. టీ20 ప్రపంచకప్-2024తో పాటు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 ట్రోఫీని రోహిత్ సేన గెలిచింది. ఇలా ఈ ముగ్గురు మేజర్ టైటిళ్లు గెలిచినా.. ధోని మాత్రం మూడు ట్రోఫీలతో వీరిద్దరి కంటే ఓ అడుగు ముందే ఉన్నాడు.

**అత్యుత్తమ కెప్టెన్ ధోని**

ఈ నేపథ్యంలో ధోనిని ఉద్దేశించి భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "పాత రోజుల్లో ఇమ్రాన్ ఖాన్ (పాకిస్తాన్).. అతడి తర్వాత అత్యుత్తమ కెప్టెన్ అంటే మహేంద్ర సింగ్ ధోని. సారథిగా తానెంత చేయగలడో అంతా చేశాడు. తానై ముందుండి నడిపించాడు. ఒంటిచేత్తో భారాన్ని మోశాడు. అనుభవం లేని.. ఓ సాధారణ జట్టును ప్రపంచకప్ విజేతగా నిలిపాడు. అందుకు టీ20 ప్రపంచకప్-2007 చక్కటి ఉదాహరణ.

**అందరికీ ఇది సాధ్యం కాదు**

ముఖ్యంగా మెగా టోర్నీ ఫైనల్స్‌లో అతడి ఆత్మవిశ్వాసం చూస్తే ముచ్చటేసేది. సాధారణ లీగ్ మ్యాచ్‌లాగే ఫైనల్లోనూ కూల్‌గా పనిచేసుకుంటూ పోతాడు. అందరికీ ఇది సాధ్యం కాదు. ఆటగాళ్లలోని అత్యుత్తమ ప్రతిభను వెలికితీసి సునాయాసంగా గెలిచేస్తాడు. కీలక సమయాల్లో రాణించగల ఆటగాళ్లు దొరుకుతూనే ఉంటారు. కానీ వారి సేవలను సద్వినియోగం చేసుకోగల కెప్టెన్లు అరుదు. అందుకే నా దృష్టిలో ఎంఎస్ అత్యుత్తమ, విభిన్న కెప్టెన్" అని సంజయ్ మంజ్రేకర్ స్టాలిన్ మథియాస్ పాడ్‌కాస్ట్‌లో పేర్కొన్నాడు.

### ఆరో పతకం ఆశలు ఆవిరి.. సింధుకు షాకిచ్చిన తొమ్మిదో సీడ్!



బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో దూసుకెళ్తున్న పీవీ సింధు పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్‌లో పతకంపై ఆశలు రేపిన తెలుగు తేజం అనూహ్యంగా క్వార్టర్ ఫైనల్లో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఉత్కంఠగా సాగిన పోరులో తొమ్మిదో సీడ్ పుత్రి కుసుమ వర్దానీ (ఇండోనేషియా) చేతిలో ఐదుసార్లు ఛాంపియన్ అయిన సింధు ఓటమిపాలైంది. దాంతో.. మరోసారి మెగా టోర్నీలో టైటిల్ సాధించకుండానే సింధు ఇంటిదారి పట్టింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో జోరు చూపిస్తున్న సింధు క్వార్టర్ ఫైనల్లో చేతులెత్తేసింది. పదహారో రౌండ్‌లో రెండో సీడ్‌ను చిత్తు చేసిన ఒలింపిక్ విజేత.. ఇండోనేషియా షట్లర్ మర్దానీకి పోటీ ఇవ్వలేకపోయింది. తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించిన వర్దానీ 21-14తో ముందంజ వేసింది. అయితే.. రెండో సెట్‌లో గొప్పగా పోరాడిన సింధు ప్రత్యర్థికి షాకిస్తూ 21-13తో సెట్ గెలిచింది. దాంతో, మ్యాచ్ మూడో సెట్‌కు వెళ్లింది. అయితే.. నిర్ణయాత్మక సెట్‌లో భారత షట్లర్ దూకుడుగా ఆడలేకపోయింది. ఫలితంగా 16-21తో సెట్‌తో పాటు సెమీఫైనల్ బెర్తును చేజార్చుకుంది సింధు. దాంతో, ఈ పోటీల్లో ఆరోసారి ఛాంపియన్‌గా నిలవాలనుకున్న ఆమె కలలు కల్లలయ్యాయి. ఈ టోర్నీలో భారత స్టార్ గతంలో ఒక స్వర్ణం, రెండు రజతాలు, రెండు కాంస్యాలు సాధించింది. జాంగ్ నింగ్ (చైనా) తర్వాత వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో అత్యధికంగా ఐదు పతకాలు గెలుపొందిన రెండో షట్లర్ సింధునే కావడం విశేషం.


**తనీషా, ధ్రువ్ జోడీకి చుక్కెదురు**

మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ తనీషా క్రాస్టో, ధ్రువ్ కపిల జోడీ కూడా ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. పదహారో రౌండ్‌లో ఐదో సీడ్ జంటపై సంచలన విజయంతో ఆశలు రేపిన ఈ జోడీ సైతం క్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. శుక్రవారం హోరాహోరీగా జరిగిన పోరులో నాలుగో సీడ్ జంట చెన్ తంగ్‌జీ, తో ఇవీ(మలేషియా) చేతిలో పరాజయం పాలైంది భారత ద్వయం. దాంతో, ఈ టోర్నీలో పతకం గెలిచిన మూడో భారత జంటగా రికార్డు నెలకొల్పే అవకాశాన్ని చేజార్చుకున్నారు తనీషా, ధ్రువ్.

### హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్ గోల్.. చైనాను చిత్తు చేసిన టీమిండియా



స్వదేశంలో జరుగుతున్న హాకీ ఆసియా కప్‌లో భారత జట్టు బోణీ కొట్టింది. ఆరంభ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాకు షాకిస్తూ పాయింట్ల ఖాతా తెరిచింది టీమిండియా. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగగా ప్రత్యర్థిని చిత్తుగా ఓడించింది. సారథి జోరుకు జుగురాజ్ సింగ్ గోల్ కూడా తోడవ్వడంతో 4-3తో మ్యాచ్‌ను ముగించిన టీమిండియా గ్రూప్ ఏ నుంచి అగ్రస్థానంలో నిలిచింది. రాజ్‌గిర్ వేదికగా ప్రారంభమైన ఆసియా కప్‌లో భారత పురుషుల హాకీ జట్టు అదిరే ఆటతో చైనాను మట్టికరిపించింది. గ్రూప్ దశలోని తొలి పోరులో ఆట మొదలైన కాసేపటికే ప్రత్యర్థి జట్టు తొలి గోల్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయినా సరే ఒత్తిడికి లోనవ్వని భారత బృందం టాప్ గేర్‌లో ఆడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ చైనా డిఫెన్స్‌ను ఛేదిస్తూ హ్యాట్రిక్ గోల్స్ చేశాడు. చైనా ఆటగాళ్లు సైతం మరో రెండు గోల్స్ చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. ఉత్కంఠ నెలకొన్న వేళ.. జుగ్‌రాజ్ సింగ్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపడంతో టీమిండియా ఆటగాళ్లు సంబురాలు చేసుకున్నారు. ఈ మెగా టోర్నీలో భారత జట్టు ఛాంపియన్‌గా నిలిస్తే ఈ ఏడాది జరుగబోయే ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్ కప్ బెర్తు కైవసం చేసుకుంటుంది.






## 'మహావతార్ నరసింహ' కలెక్షన్స్.. దేశాన్ని ఏకం చేసిన గర్జన

'మహావతార్ నరసింహ' కలెక్షన్స్ పరంగా రికార్డ్ క్రియేట్ చేసింది. జులై 25న విడుదలైన ఈ యానిమేటెడ్ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభించింది. సినిమా రిలీజై ఆరు వారాలు పూర్తి అయినప్పటికీ కొన్నిచోట్ల హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో రన్ అవుతుంది. దీంతో ఈ చిత్రం కలెక్షన్స్ పరంగా అరుదైన మైలురాయిని అందుకుంది. ఈ మేరకు చిత్ర యూనిట్ ఒక పోస్టర్‌ను పంచుకుంది. 'మహావతార్ నరసింహ' చిత్రం రూ. 300 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిపోయింది. ఇండియా బిగ్గెస్ట్ యానిమేటెడ్ చిత్రంగా నిలిచిందంటూ నిర్మాణ సంస్థ హెూంబాలే ఫిల్మ్స్ ప్రకటించింది. దేశాన్ని ఏకం చేసిన నరసింహ గర్జన అంటూ పేర్కొంది. శ్విన్ కుమార్ దర్శకత్వంలో హెూంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధవాన్, కుశల్ దేశాయ్, చైతన్య దేశాయ్ సంయుక్తంగా 'మహావతార్ నరసింహ' యానిమేటెడ్ చిత్రాన్ని తెరకెక్కించారు. తెలుగులో గీతా ఆర్ట్స్ బ్యానర్ నుంచి అల్లు అరవింద్ విడుదల చేశారు. కేవలం తెలుగులోకే రూ. 47 కోట్ల నెట్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది.

## వాడి ప్రేమకథలో వేలు పెడితే ఇలాగే ఉంటుంది.. 'మోగ్లీ' గ్లింప్స్




రోషన్ హీరోగా నటిస్తున్న చిత్రం 'మోగ్లీ' తాజాగా ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. రాజీవ్ కనకాల- సుమ వారసుడిగా చిత్రపరిశ్రమలో ఎంట్రీ ఇచ్చిన రోషన్ 'మోగ్లీ' ప్రేమకథతో వస్తున్నాడు. తాజాగా విడుదలైన గ్లింప్స్ నాని వాయిస్‌తో మొదలౌతుంది. 25 సంవత్సరాలు నిండని ఓ కుర్రాడు 30 మందిని తిండి, నిద్ర లేకుండా పరిగెత్తించాడంటూ నాని వాయిస్‌తో డైలాగ్ ప్రారంభమౌతుంది. వాడు గ్యాంగ్ స్టర్ కాదు, క్రిమినల్ కాదంటూనే వాడి కథేంటో తెలుసుకోవాలంటే మోగ్లీ చూడాలని చెప్పాడు. ఇందులో హీరోయిన్‌గా సాక్షి సాగర్ నటించారు. కలర్‌ఫోటో సినిమా దర్శకుడు సందీప్ రాజ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.




## బీర్ అనేది ఒక ఎమోషన్.. ఆసక్తికరంగా తమన్నా కొత్త వెబ్ సిరీస్ ట్రైలర్

ఇటీవలే 'ఓదెల 2'తో ప్రేక్షకులను అలరించిన మిల్కీ బ్యూటీ తమన్నా ఈసారి వెబ్ సిరీస్‌తో అలరించడానికి ప్రేక్షకుల ముందుకు వస్తుంది. నటి తమన్నా బాలీవుడ్ నటి డయానా పెంటీ ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా వెబ్ సిరీస్ 'డు యూ వనా పార్ట్‌నర్' కాలిన్, అర్చిత్‌కుమార్ ఈ వెబ్ సిరీస్‌కు సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' ఒరిజినల్ సిరీస్‌గా ఈ చిత్రం రుపొందుతుంది. ఈ వెబ్ సిరీస్ సెప్టెంబర్ 12 నుంచి స్ట్రీమింగ్ కాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కార్పోరెట్ జాబ్‌లతో విసిగిపోయిన ఇద్దరు స్నేహితులు స్వయంగా బీర్ తయారు చేసి కంపెనీ పెడదం అనుకుంటారు. ఈ క్రమంలో వారికి ఎదురైన అనుభవాలు ఏంటి అనేది ఈ వెబ్ సిరీస్ స్టోరీ అని తెలుస్తుంది. కామెడీ అండ్ థ్రిల్లర్‌గా ఈ సిరీస్ రాబోతుంది.

## పెళ్లి పీటలెక్కనున్న విశాల్.. హీరోయిన్ సాయి ధన్సికతో నిశ్చితార్థం

కోలీవుడ్ అగ్ర నటుడు విశాల్, నటి సాయి ధన్సిక వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నేడు విశాల్ విశాల్ పుట్టినరోజు సందర్భంగా వీరి నిశ్చితార్థం చెన్నైలోని విశాల్ నివాసంలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ జంట తమ ప్రేమ విషయాన్ని మే నెలలోనే వెల్లడించిన విషయం తెలిసిందే. నిజానికి ఈరోజు వీరి వివాహం జరగాల్సి ఉండగా.. నడిగర్ సంఘం భవన(తమిళ ఫిల్మ్ అసోసియేషన్) నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉన్నందున వివాహాన్ని వాయిదా వేసుకున్నారని తెలుస్తోంది. హీరోయిన్ ధన్సిక విషయానికి వస్తే.. హీరోయిన్ పక్కన జూనియర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ అమ్మడు రజనీకాంత్ కబాలి సినిమాతో ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారింది. ఈ సినిమాలో సూపర్ స్టార్ కూతురిగా నటించడంతో అందరి కళ్లు ఈ ముద్దుగుమ్మపై పడ్డాయి. అనంతరం తమిళంతో పాటు తెలుగులో ఫుల్ బిజీగా మారింది ఈ అమ్మడు.



Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108